జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 31 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 145 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:03 AM , సూర్యాస్తమయం : 06:48 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ముందే సవాల్ చేయాల్సింది కదా?

**నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం**
**తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న**

న్యూఢిల్లీ,జూలై30(ప్రజాజ్యోతి): నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను

మిగతా1 2లో..

## జడ్చర్ల బైపాస్‌కు ఓకే..

**బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని గడ్కరీ హామీ**

మహబూబ్ నగర్,జూలై30(ప్రజాజ్యోతి): జడ్చర్ల బైపాస్ రోడ్డు గురించి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపి డికె అరుణ కలిశారు. ఎంపి డికె అరుణతో కలిసి జడ్చర్ల బైపాస్ రోడ్డు ఆవశ్యకతను

మిగతా 2లో..



# వణికించింది

# రష్యాలో భారీ భూకంపం

**రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు**
**సునామీ హెచ్చరికల జారీ**

- రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
- అత్యవసర హెచ్చరికలు జారీ
- సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం
- రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం
- జపాన్ తీరంతో పాటు, అమెరికాలోనూ ప్రభావం
- ప్రజలను అప్రమత్తం చేసిన ఆయాన దేశాలు
- సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న రాకాసి అలలు
- చైనాలోనూ వాతావరణ బీభత్సం.. భారీగా వర్షాలు

మాస్కో,జూలై30(ప్రజాజ్యోతి): రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి.

మిగతా 2 లో..



## సునామీ హెచ్చరికలతో భారత్ అప్రమత్తం

- అమెరికా తీర ప్రాంత ప్రజలకు హెచ్చిరకలు
- స్థానిక అధికారుల సూచనలు పాటించాలని ఆదేశం
- ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్న ట్రంప్

న్యూయార్క్,జూలై30(ప్రజాజ్యోతి): రష్యాలో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించడంతో రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీర ప్రాంతాలను సునామీ తాకింది. ఈ నేపథ్యంలో అమెరికాలోని భారత కాన్సులేట్ జనరల్ అప్రమత్తమైంది. ప్రజలంతా అవసరమైన జాగ్రత్తలు


మిగతా 2 లో..

## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

**నింగిలోకి దూసుకెళ్లిన ఉమ్మడి ఉపగ్రహం**

శ్రీహరికోట,జూలై30(ప్రజాజ్యోతి): ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన ' నిస్సార్ ' శాటిలైట్ నింగిలోకి దూసుకువెళ్లింది. బుధవారం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి జీఎస్ఎల్‌వి -ఎఫ్ 16 వాహక నౌక ఈ శాటిలైట్‌ను నింగిలోకి తీసుకువెళ్లింది. మరో 18నిమిషాల తర్వాత సూర్య అనువర్తిత కక్ష్యలోకి ప్రవేశించనుంది. భూమి కదలికలను నిశితంగా పరిశీలించేందుకు సుమారు రూ. 11,200కోట్ల వ్యయంతో ఇస్రో, నాసా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా

మిగతా 2 లో..



# రాష్ట్రంలో మరో కొత్త.. డిస్కమ్ ఏర్పాటు

**కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు**

**అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు**



హైదరాబాద్,జూలై30(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్,

మిగతా 2 లో..

## సీఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

**పాదయాత్రతో పాటు పలు అంశాలపై చర్చ**

హైదరాబాద్,జూలై30(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై

మిగతా 12 లో..



## భారీ వర్షాలతో అమర్‌నాథ్ యాత్రకు అంతరాయం

శ్రీనగర్,జూలై30 (ప్రజాజ్యోతి): కశ్మీర్‌లో భారీ వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే పహల్గాం, బల్తాల్ రూట్లను బుధవారం అధికారులు రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా జమ్ము

మిగతా 2 లో..

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

ఖమ్మం,జూలై30(ప్రజాజ్యోతి): రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల



మిగతా 12 లో..



## ట్రంప్ సుంకాల దాడి

**భారత్‌పై 25 శాతం విధిస్తున్నట్లు వెల్లడి**

వాషింగ్టన్,జూలై30(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టు నెగ్గించుకున్నాడు. భారత్‌పై సుంకాల చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు- ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు- చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు.

మిగతా 12 లో..

# ఈడీ అదుపులో తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్

- హైదరాబాద్‌లో పలుచోట్ల ఈడీ దాడులు
- సోదాల్లో భారీగా నగదు పట్టివేత
- గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు



హైదరాబాద్,జూలై30(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. కళ్యాణ్ ఇంట్లో సోదాలు అనంతరం నేరుగా ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ మొయినుద్దీన్ తోకలిసి అక్రమాలకు పాల్పడినట్లు- తేల్చారు. రూ. 700 కోట్లు- స్కామ్ జరగడంతో మనీ లాండరింగ్ కోణంలో విచారణ చేస్తున్నారు. ఈడీ కార్యాలయంలో కళ్యాణ్‌ను ప్రస్తుతం విచారిస్తున్నారు.మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్ ఇంట్లో

మిగతా 12 లో..

## ఓటిటిల ద్వారా అశ్లీలతను సహించేది లేదు

**ఇప్పటివరకు 43 ఓటిటి వేదికలను బ్లాక్ చేసాం**
**లోక్‌సభకు వెల్లడించిన కేంద్రమంత్రి మురుగన్**

న్యూఢిల్లీ,జూలై30(ప్రజాజ్యోతి): ఓటీటీ వేదికల్లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న అభ్యంతరకర వీడియోలను కట్టడి చేయడాన్ఇన కేంద్రం సమర్థించింది. ఇది విచ్చలవిడిని అడ్డుకునే చర్యగా పేర్కొంది. అశ్లీలతను ప్రసరం చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు చేపడుతోంది. అశ్లీలత, అనైతికత, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను ప్రసారం చేసే పలు ఓటీటీ వేదికలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవల 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధించగా..

మిగతా 12 లో..

## కాశ్మీర్‌లో మరో ఇద్దరు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్,జూలై30(ప్రజాజ్యోతి): జమ్ముకశ్మీర్ లోని పూంచ్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హతమార్చిన రోజుల వ్యవధి లోనే ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఆపరేషన్‌కు శివశక్తి అని కోడ్ పేరు

మిగతా 12 లో..



# కృష్ణమ్మ జలధారల సవ్వడి

**సాగర్‌లో పర్యాటకుల సందడి**

- 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల
- సాగర్ అద్భుత దృశ్యాలతో పర్యాటకులు పరవశం
- అద్భుత దృశ్యాలను కెమెరాలలో బంధిస్తున్న పర్యాటకులు

నాగార్జునసాగర్ జులై 30 (ప్రజా జ్యోతి): నాగార్జునసాగర్ లో పర్యాటకుల సందడి నెలకొంది ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్టు గేట్లు 26 తెరిచి రెండవ రోజు కావడంతో ఈ అద్భుత దృశ్యాలను చూసి తిలకించేందుకు పర్యాటకులు భారీగా ఇక్కడికి వచ్చారు, రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్ మరియు,ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు సాగర్ అందాల దృశ్యాలను చూసి తిలకించారు,ప్రాజెక్ట్ అందాలను పర్యాటకులు వారి సెల్ ఫోన్ కెమెరాలలో చిత్రాలను

మిగతా 12 లో..

# బెట్టింగ్ యాప్‌ల కేసు..

**ఈడీ విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్**

హైదరాబాద్,జూలై30(ప్రజాజ్యోతి): బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్టు- ఈడీ అనుమానిస్తోంది. నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు. రానా

మిగతా 12 లో..



## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

**నేడు తీర్పు వెలువరించే అవకాశం**

న్యూఢిల్లీ,జూలై30(ప్రజాజ్యోతి): తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అనర్హతవేటు పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించనున్నది. స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేసే అంశంపై సర్వోన్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించనున్నది. స్పీకర్ నిర్ణయం తీసుకునేలా కోర్టులు జోక్యం చేసుకోవచ్చా? అనే అంశంపై ఇప్పటికే వాదనలు విన్నది. ఈ అంశంపై ఇప్పటికే సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. దాంతో తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఈ కేసులో

మిగతా 2 లో..

# సంపాదకీయం

## భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామార్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

## సునామీ హెచ్చరికలతో భారత్ అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలని సూచించింది. సునామీ ముప్పును శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. కాలిఫోర్నియా, హవాయితో పాటు అమెరికా పశ్చిమ తీర రాష్ట్రాల్లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. అమెరికా అధికారులు జారీ చేసే అలర్ట్‌లను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాటించాలి. సునామీ హెచ్చరికలు జారీ అయితే.. వెంటనే ఎత్తైన ప్రాంతాలకు తరలి వెళ్లండి. తీర ప్రాంతాలకు దూరంగా ఉండండి. అత్యవసర పరిస్థితికి సిద్ధమవ్వండి. మీ ఎలక్ట్రానిక్ పరికరాలకు ఛార్జింగ్ ఉండేలా చూసుకోండి. సాయం కోసం ఎమర్జెన్సీ నంబర్లను సంప్రదించండని కాన్సులేట్ జనరల్ 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది. మరోవైపు, తాజా పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. పసిఫిక్ మహా సముద్రంలో భారీ భూకంపం కారణంగా హవాయి ప్రాంతానికి సునామీ అలర్ట్ జారీ అయ్యింది. అమెరికాలోని పసిఫిక్ తీర ప్రాంతాలకూ ముప్పు పొంచి ఉంది. ప్రజలంతా ధైర్యంగా ఉండండి. సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లండి. అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు పాటించండని అధ్యక్షుడు సూచించారు. రష్యా తీర ప్రాంతమైన పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్‌స్కీ లో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 8.8గా నమోదైంది. దీంతో రష్యాలోని కురిల్ దీవులు, జపాన్ దీవులను సునామీ తాకింది. రాకసి అలలు భారీగా ఎగసిపడుతున్నాయి. భూకంపం కారణంగా అనేక భవనాలు కొన్ని నిమిషాల పాటు- కదిలాయి. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మరోవైపు, సునామీ నేపథ్యంలో ఇప్పటికే పలు తీర ప్రాంతాలను వరద ముంచెత్తినట్లు- తెలుస్తోంది. ఆయా ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

# రాష్ట్రంలో మరో కొత్త.. డిస్కమ్ ఏర్పాటు



మొదటిపేజీ తరువాయి..

200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.



# వణికించింది

మొదటిపేజీ తరువాయి..

తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్‌స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్‌స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో-కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది. రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు- ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది.

అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామీ సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామీనే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు- చుట్టు-పక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

## జడ్చర్ల బైపాస్‌కు ఓకే..

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర మంత్రికి ఎమ్మెల్యేలు, ఎంపి వివరించారు. జడ్చర్ల బై పాస్ రోడ్డు మంజూరు చేస్తామని, దీనికి సంబంధించిన డిపిఆర్ ను స్టడీ చేసిన అనంతరం బడ్జెట్‌లో రోడ్డుకు నిధులు కేటాయిస్తామని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

## ముందే సవాల్ చేయాల్సింది కదా?

మొదటిపేజీ తరువాయి..

సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహంగా నిలవనుంది. ఈ వాహక నౌకను తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు. నాసా, ఇస్రో కలిసి రూపొందించిన సింథటిక్ ఎపెర్చర్ రాడార్ ఉపగ్రహం కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లు సమకూర్చింది. అలాగే భారత్ 90 మిలియన్ డాలర్లు కేటాయించింది. ఈ నైసార్ ఉపగ్రహం అత్యంత శక్తివంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లలో ఒకటిగా నిలిచింది. దాదాపు 2392 కిలోల బరువు గల ఈ ఉపగ్రహం.. జీఎస్ఎల్‌వీ బయలుదేరిన 18:59 నిమిషాలకు భూమి నుంచి 747 కిలోమీటర్ల ఎత్తులో విడిపోనుంది.



## భారీ వర్షాలతో అమర్‌నాథ్ యాత్రకు అంతరాయం

మొదటిపేజీ తరువాయి..

నుంచి యాత్రకు వెళ్లే మార్గాన్ని కూడా గురువారం రద్దు చేయనున్నట్టు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందున బల్తాల్, నున్వాన్/???ందన్‌వారి స్థావర శిబిరాల నుంచి యాత్రను రద్దు చేయడమైందని , అలాగే భగవత్‌నగర్ నుంచి బల్తాల్, నున్వాన్ శిబిరాల నుంచి గురువారం కూడా యాత్రను రద్దు చేస్తున్నట్టు- డిపిఆర్ డివిజనల్ కమిషనర్ రమేశ్ కుమార్ వెల్లడించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

మొదటిపేజీ తరువాయి..

గురువారం ఉదయం సీజేఐ ధర్మాసనం తీర్పును వెలువరించనున్నది. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆయా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆయా పిటిషన్లపై సుప్రీంకోర్టు పలుసార్లు విచారణ జరిపింది. ఎమ్మెల్యేల అనర్హతపై తాజాగా తీర్పును వెలువరించనున్నది. బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల భవితవ్యం గురువారం తేలనున్నది. దాంతో రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

# కొత్త చైనా గురు రాహుల్

### ఆయనకు మనకన్నా..చైనాపైనే నమ్మకం

### లోక్‌సభలో జై శంకర్ ఘాటు విమర్శలు

### సింధు జలాల నిలిపివేత యదాతథం

### పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు అమలు చేస్తాం

### రాజ్యసభలో కేంద్రమంత్రి జైశంకర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ,జూలై30(ప్రజాజ్యోతి): అధికార, ప్రతిపక్ష పార్టీల మాటల యుద్ధంతో పార్లమెంట్ సమావేశాలు చాలా వాడి వేడీగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బుధవారం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ ను కొత్త చైనా గురువు అంటూ పరోక్ష దాడి చేశారు. లోక్ సభలో మాట్లాడుతూ రాహుల్ గాంధీని విమర్శించారు. డోక్లాం సంక్షోభం వంటి కీలక సమయాల్లో భారత ప్రభుత్వం వివరణ గురించి చైనా రాయబారి నుండి ప్రైవేట్ ట్యూషన్ తీసుకోవడానికి కాంగ్రెస్ నాయకుడు ఇష్టపడతారని జైశంకర్ అన్నారు. 2017 డోక్లాం ప్రతిష్టంభన సమయంలో, భారత వైఖరిని సపోర్ట్ చేయకుండా.. చైనా రాయబారిని కలిశారని జైశంకర్ గుర్తు చేశారు. 'డోక్లాం సంక్షోభం కొనసాగుతోంది. మన సైన్యం చైనా సైన్యాన్ని ఎదుర్కొంటు-ండగా, ప్రతిపక్ష నాయకుడు.. మన ప్రభుత్వం లేదా విదేశాంగ మంత్రిత్వ నుండి కాకుండా, చైనా రాయబారి నుండి వివరణ తీసుకునేందుకు ఎంచుకున్నారని జైశంకర్ విమర్శించారు.కాగా, చైనాతో కాంగ్రెస్ అనుమానాస్పద సంబంధాలను కలిగి ఉందని జైశంకర్ ఆరోపించడం ఇదే మొదటిసారి కాదు. జూలై 25న, కాంగ్రెస్ కు చైనాతో 'రహస్య ఒప్పందాల' దీర్ఘకాల చరిత్ర ఉందని ఆయన ఆరోపించారు. వారి ఒప్పందాలు దేశ సార్వభౌమత్వాన్ని, వ్యూహాత్మక స్థితిని నిరంతరం రాజీ పడేలా చేశాయని అన్నారు. 1962 ఇండో-చైనా యుద్ధాన్ని ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ విధానాలే బలహీనమైన భౌగోళిక రాజకీయ స్థానానికి కారణమని ఆరోపించారు. దౌత్యపరంగా, వ్యూహాత్మకంగా.. పెరుగుతున్న చైనా ప్రభావాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పదేపదే విఫలమైందని జైశంకర్ ఆరోపించారు. పాకిస్తాన్‌కు సింధూజలాల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టు-గా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.



## సాధార్మాట్‌ను సస్యశ్యామలం చేస్తా

### - ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్‌లో సదర్మాట్ నీటి విడుదల



**ఖానాపూర్ జూలై 30 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ కడెం మండలాల రైతంగానికి జీవన ఆధారమైన సదర్ మట్ కెనాను సస్య శామలం చేస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు బుధవారం ఖానాపూర్ మండలంలోని మేడం పల్లి ప్రాంతంలో గల సదర్ మాట్ కెనాల్ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేసిన కెనాల్అన్ని రకాలుగా అభివృద్ధిచేసి తీరుతామన్నారు పక్క నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో నిర్మించిన సదర్ మాట్ బ్యారేజ్ నుండి ఈ ప్రాంత రైతులకు సమృద్ధిగా నీరందెందుకు ప్రత్యేకంగా ఏడు కిలోమీట ర్లకెనాల్ నిర్మాణానికి కృషి చేస్తామనిఅన్నారు రైతుల నీటిని సక్రమంగా వాడుకొని పంటలు పండించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ వైస్ చైర్మన్ మాజీద్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజురా సత్యం మాజీ మార్కెట్ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య ఎస్ ఎస్ అధ్యక్షులు సత్యం రెడ్డి జంగిల్ శంకర్ ఆకుల వెంకట్ గౌడ్ జన్నారం శంకర్ లక్ష్మీకాంతం గౌడ్ మాజీవైస్ ఎంపీపీ తోట సత్యంతో పాటు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్డుల పంపిణీ...



**బెజ్జూర్ జూలై 30(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే. జాయింట్ కలెక్టర్ డేవిడ్. సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల లతోకలసి నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు పంపిణీ చేసారు. సందర్భంగా ఎమ్మెల్సీ దండేవిఠల్ మాట్లాడుతూ. గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. నేడు ప్రజ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారు అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సమాఖ్య సంఘాల ద్వారా మహిళలకు అద్దె బస్సులను ఇచ్చామన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్....



**బెజ్జూర్, జూలై 30 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కోర్తగూడ గ్రామానికి చెందిన కొరెత శ్రీశైలం కుటుంబ సభ్యులకుసీఎం సహాయనిధి చెక్కును బెజ్జూర్ మండల కేంద్రం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం సహాయనిధి పథకం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఆపద సమయంలో సంజీవినీలా పని చేస్తోందని పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనీ తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం మృతికి కారణమైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి....



**వాంకిడి, జులై 30 (ప్రజాజ్యోతి) :** కొమరం భీమ్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని పిహెచ్సి ఆరోగ్య కేంద్రంలో నిన్న రాత్రి గొల్లగూడెం కు చెందిన మొగిలి చిన్నాన్న కుమారుడు శ్యామ్ (నాలుగు సంవత్సరాలు) పాము కాటు వేయడంతో హాస్పటల్ సందర్శించిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ గారు మాట్లాడుతూ రాత్రి 11:30 కు హాస్పిటల్కు తీసుకువచ్చిన వైద్యం అందించకపోవడంతో మరియు అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో వారు హుటాహుటిన బైకుపై బెల్లంపల్లి హాస్పిటల్ కి చేరుకున్న కొద్ది నిమిషాలకే మృతి చెందడం జరిగింది రెబ్బెన హాస్పిటల్లో సరైన వైద్య సిబ్బంది లేకపోవడం మందులు అందుబాటులో లేకపోవడం మరియు ఉన్న సిబ్బంది వారు మధ్యాహ్ననికే ఇంటికి వెళ్లడం జరుగుతుం దని వీరికిపై అధికారుల పర్యవేక్షణ కరువైందని అన్నారు.

రెబ్బెన మండలంలో సుమారుగా 80000 జనాభా ఉంటుందని రేబ్బెన నేషనల్ హైవేపై ఎప్పటికీ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దీనికి ఒకే ఒక్క డాక్టర్ నియమించడం ఆ డాక్టర్‌కి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పగించడంతో రెబ్బెన మండల ప్రజలకు సరైన వైద్యం అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల ప్రాణాలు కాపాడాలన్న సోయిలేదని దీనిపై ప్రభుత్వ అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో ఈ ఆసుపత్రిలో ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని అసలే వర్షాకాలం ఇలాంటి సమయంలో వైద్య సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండి అందుబాటులో ఉండవలసి ఉండగా వైద్య సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా చిన్నారి బాలుడు మృతి చెందడానికి వైద్య సిబ్బంది కారణం ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించి రోగుల ప్రాణాలను కాపాడాలని బిజెపి డిమాండ్ చేస్తుంది లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లేష్ మరియు లక్ష్మింపూర్ మాజీ సర్పంచ్ కోలే శ్యామ్ రావు. ఎనగంటి శ్రీశైలం. చౌదరి సుభాష్. కాశవేణి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ






### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ఖానాపూర్ జూలై 30 (ప్రజా జ్యోతి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపెల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. ఖానాపూర్ మండలంలో మొత్తం 1,669 కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు 2,532 కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగింది. వచ్చే నెల నుంచే లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే, వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 4201 కొత్త కార్డులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత పదేళ్లుగా కొత్త కార్డుల మంజూరుల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. పెన్షన్లు, రైతు రుణమాఫీ, యువకిరణాలు వంటి పథకాలు కార్డుల లేకపోవడంతో అర్హులకు మంజూరు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.500కి గ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కడెం ప్రాజెక్టు మారమ్మత్తులకు 9కోట్ల 40 లక్షలు, సదర్మాట్ కెనాల్ మరమ్మతులకు రూ.39 లక్షలు, ఖానాపూర్ పట్టణానికి త్రాగునీటి సదుపాయం కోసం అమృత్ పథకం కింద రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం కలెక్టర్, శాసనసభ్యులు కలిసి మహిళలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ పథకం కింద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, వైస్ చైర్మన్అ మాజీద్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఓ రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సునీతతో పాటు పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూలై 30(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమ విద్య, వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాల, బాలికల వసతి గృహాలను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ఉదయం-సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. సిలబస్‌ను నిశ్చిత సమయంలోగా పూర్తి చేయాలని చెప్పారు. వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కూరగాయలు, వంట సామాగ్రిని పరిశు భ్రంగా నిల్వ ఉంచాలన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, తక్షణమే మెరుగైన చికిత్స అందించాలన్నారు. రాత్రి వేళల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని తెలిపారు.

అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వసతి గృహాల్లో సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం కలెక్టర్ భవిత కేంద్రంను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తహసీల్దార్ సుజాత, ఎంపిడిఓ సునీత, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌ల్లో అనరులను తొలగించి నిరుపేద అర్హులకు ఇల్లు ఇవ్వాలి

### ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు వినతి పత్రం సమర్పించిన వామపక్షాలు





**ఖానాపూర్ జూలై 30(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణ శివారులోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లలో అనారులను తొలగించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని ఖానాపూర్ పట్టణంలో ర్యాలీ ధర్నా అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో సిపిఐ (ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శిసునారికారి రాజేష్, ఎంసి పిఐయు జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పసుపుల వెంకన్నలు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్‌లు గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు జరిగాయని, అనేకసార్లు ఉన్నతాధికారులకు విన్న వించినప్పటికీ ప్రస్తుతం జిల్లా యంత్రాంగం ఇప్పటికే రెండు మూడు దఫాలుగా విచారణ పేరుతోటి కాలయాపన చేసిందన్నారు కాలయాపన చేయకుండా గతంలో ఏదైతే లక్కీ డ్రా ద్వారా జరిగినటువంటి నిజమైన లబ్ధిదారులకుకేటాయించలే దన్నారు ఖానాపూర్ పట్టణంలో గత 30 40 సంవత్సరాల నుండి గూడు గుడిసె లేనటువంటి నిరుపేదలకు కేటాయించాల్సింది పోయి కోటీశ్వరులకు కేటాయించడం ఎంతవరకు సమంజసం. ఖానాపూర్ పట్టణంలో పేదలకు కేటాయించకుండా ఇతర రాష్ట్రాలకు వారికి ఫేక్ అడ్రస్లు సృష్టించి డబల్ బెడ్ రూమ్ ఇచ్చారని ఇప్పటికే కొందరు డబల్ బెడ్ రూమ్ లను అద్దెకిస్తున్నారని ఆరోపించారు. గతంలో అక్రమాలు జరిగా యని ఆందోళన చేసిన నిరుపేదల పైన అప్పటి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడంజరిగిందని అన్నారు గత సర్వే సమగ్రంగా విచారణ జరిపి అనరులను తొలగించి నిజమైన పేదలకు ఇండ్లు కేటాయించా లని, ఖానాపూర్‌లో డబల్ బెడ్ రూమ్ కోసం పోరాటం చేసిన లబ్ధి దారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, అనరులను తొలగించి అరులకు ఇళ్లను కేటాయించాలని, సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా పూర్తిస్థాయిలో సమగ్ర సర్వే చేసి అరులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లో ఇవ్వాలని, అరులను ఇల్లు కేటాయిం చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్లతో ఎమ్మెల్యే బొజ్జా పటేల్‌కుకి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వే సమగ్రంగా చేయించి సమస్యను తొందర్లోనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి బుక్యా సురేందర్ ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, రాధా, కవిత స్వప్న పద్మ సునీత,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## దస్తురాబాద్ మండలంలో 1352 రేషన్ కార్డుల పంపిణీ

### - సన్నబియ్యంతో సల్ల గుండాలి - ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూలై 30 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ కార్డులు పేద ప్రజలకు ఆదుకునేందుకే మంజూరు చేశామని సన్న బియ్యం తింటూ చల్లగా ఉండాలని పదేండ్ల ప్రభుత్వంలో ఒక్క కార్డు ఇవ్వని బిఆర్ఎస్‌పై తీవ్రంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి బుధవారం దస్తురాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు అనేది అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రామాణిక గుర్తింపు అని అన్నారు. నూతన కార్డుల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణ మాఫీ, పింఛన్లు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాల నుంచి పేదలు లబ్ధి పొందవచ్చని తెలిపారు. దస్తురాబాద్ మండలానికి 1352 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని, కుటుంబ సభ్యుల పేర్లను కూడా చేర్చినట్లు పేర్కొన్నారు. గతంలో వివాహితులు, పుట్టినపిల్లలకు కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.

ఇకపై ఎవరికైనా రేషన్ కార్డు అవసరమైతే ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మంజూరైన కార్డులను ఇంటి వరకు అధికారులే చేర్చుతారని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని, ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రేషన్ కార్డుల ద్వారా పేదలు ప్రభుత్వ పథకాలు పొందుతూ గౌరవప్రదంగా జీవించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, మండల ప్రత్యేక అధికారి నాగవర్ధన్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, తహసీల్దార్ విశ్వంబర్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొత్త గ్రంథాలయం భవనం కావాలని స్థానికుల కోరిక

**బజార్ హత్నూర్ గ్రంథాలయంకు అన్ని అడ్డంకులే.... కొత్తగా గ్రంథాలయంకు భవనం కావాలని స్థానికుల కోరిక. గ్రంథాలయం కొత్త అధ్యక్షులుగ మల్లెపూల నర్సయ్య కోరిక తీరుస్తారని పలువురి ఆశ.**



**బజారత్నూర్ ప్రజా జ్యోతి 30 జులై :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో గ్రంథాలయంలో చదువుటకు వెళ్లే పాఠకులకు రాకపోకలకు అన్ని అడ్డంకులే ఉన్నాయి. పశువుల ఆసుపత్రిలో ఒక మూలన శిథిలమైన భవనంలో ఈ గ్రంథాలయం కొనసాగుతుంది. ఈ భవనం వర్షపు నీటిలో కూరుకుపోతుంది. పశువుల ఆసుపత్రి కోసం నిర్మాణం చేసిన ఈ భవనం నాణ్యత లేదని ఆ భవనం కాక కొత్త భవనం పక్కన కొత్త భవనం నిర్మించి దాంట్లో మార్చారు. పనికి రాని భవనం గ్రంథా లయంకు కేటాయించారు. పాత గ్రామ పంచాయతీలో కేటాయించి ఇస్తే బాగుండేది. కానీ ఇలా పశువుల ఆసుపత్రి లో గ్రంథాలయం ఉండుటతో ఇటు పశువులు రోగాల బారిన పడి రావడం, అటు పాఠకులకు ఇబ్బందిగా ఉంది. గతంలో కొత్త భవనం కోసం ప్రయత్నం చేసిన విఫలం అయినది. ప్రస్తుతం బజార్ హత్నూర్ మండల కేంద్రంకు చెందిన వ్యక్తి మాజీ జడ్పీటీసీ, సౌమ్యులు అయిన మల్లెపూల నర్సయ్యకు రాష్ట్ర ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులుగా పదవిని ఆయన కాంగ్రెస్ పార్టీ కి ప్రజలకు చేసిన సేవకు గుర్తింపుగా నియామకం చేసింది. దీనితో బజార్ హత్నూర్ ప్రజలలో ఆశలు చిగురించాయి. బజార్ హత్నూర్ కు ఒక కొత్త గ్రంథాలయం కోసం అయన కృషి చేస్తారని పలువురు ఆశలు ఆయన పై పెంచు కొన్నారు.గ్రంథాలయఅధ్యక్షులు అయిన మల్లెపూల నర్సయ్య బజార్ హత్నూర్ మండల ప్రజల కోరిక మేరకు స్పందించి ప్రజల కోరిక నెరవేరుస్తారని పలువురు ఆశిస్తున్నారు.

## పశు వైద్యశాల ప్రాంగాణంలో వర్షపు నీరు

### - మూగజీవులకు చికిత్స చేయలేని పరిస్థితి. డాక్టర్‌కు తప్పని తిప్పలు





**బజారత్నూర్ 30 జులై ప్రజాజ్యోతి :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పశు వైద్యశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిలిచిపోవడం వలన పశువులకు వైద్యశాలకు ఇబ్బంది కలిగిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించ డానికి తగిన చర్యలు తీసుకోవాలి. వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల. వైద్యం చేయడానికి. వైద్య సిబ్బందికి కూడా అసౌకర్యంగా ఉంది. నిలిచిపోయిన నీరు పరిసరాలను కలుషితం చేస్తుంది. వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల దోమలు ఇతర క్రీములు వృద్ధి చెంది పశువులకు వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా చర్మవ్యాధులు జీర్ణ కోశా వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వైద్యశాల ప్రాంగణంలో నీరు నిలిచిపోకుండా ఉండేందుకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి.పశువులకు చికిత్స చేయు స్థలాన్ని కాస్త ఎత్తుగా ఉండేలా మొరం వేయించాలని రైతులు కోరుతున్నారు.తద్వారా వర్షపు నీరు సులభంగా వెళ్లిపోయేలా చేయాలని స్థానిక నాయకులని సంబంధిత అధికారుల్ని. రైతులు కోరుతున్నారు.

## లయన్ బాబూరావు జన్మదిన సందర్భంగా గంగాయిపేటలో అన్నదానం




**ఖానాపూర్ జులై 30(ప్రజాజ్యోతి) :** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ గట్మనేని బాబూ రావు జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆద్వర్యంలో మండలంలోని కుగ్రామం గంగాయిపేటలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత అధ్యక్షుడు లయన్ సాదుల వెంకట స్వామి మాట్లాడుతూ ప్రపంచంలో అన్నదానాన్ని మించిన దానం లేదని అన్నారు. తోటి వారి ఆకలి తీర్చటం కంటే గొప్ప విషయం మరొకటి లేదని, ఈ ఉద్దేశ్యంతోనే బాబూరావు గారు ప్రతి సంవత్సరం వందకు పైగా క్లబ్బుల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాఘమల్ల రాజశేఖర్, కోశాధికారి పీసర రాంఛందర్, డి.సిలు పాలెపు సుదర్శన్,అయిల్నేని సంజీవరావు, డైరెక్టర్ మహాజన్ జితెందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కృషి చేస్తా

### శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూలై 30 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధి తో పాటు ఆలయాలకు కూడా అన్ని సౌకర్యాలు సమకూరుస్తుందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. ఖానాపూర్ పట్టణంలోని గాంధీ నగర్ రెంకొని వాగు వద్ద గల శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే మొక్కలు నాటారు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా ఆలయ కమిటీ పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో ఆలయ నిర్మాణం జరిగిందని అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బొజ్జు పటేల్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ బీసీ రాజన్న సిరిపురం నాగరాజు మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం తాజా మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ ద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికెని దయానంద్ తోట సత్యం జన్నారం శంకర్ మధిరె సత్యనారాయణ శేషాద్రి తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మందులకు రోగం తగ్గదు మంత్రంద్వారా రోగం తగ్గుతది

– కొన్నిచోట్ల ఆర్ఎంపి డాక్టర్లు చేస్తున్న పని ఇదే



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 30:** మందుల ద్వారా రోగం తగ్గదు మంత్రంద్వారా రోగం తగ్గుతుంది ఇది నిజమేనా అంటే నిజమే అంటున్న ప్రజలు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలంలో రెచ్చిపోతున్న దొంగ బాబాలు దయ్యాలు భూతాలు పూజల పేరుతో తాయితల పేరుతో జనాల నుండి సొమ్ము వసూలు చేస్తున్నారు మండల కేంద్రంలో కొందరు మరియు ఉదండాపురం గ్రామంలో ఒక ఆర్ఎంపి మందులకి తగ్గని రోగాన్ని మంత్రాలు ద్వారా తగ్గిస్తానని మంత్రాలు తాయితలు సాంబ్రాణి ఇచ్చి వేళ్ళకు వేలు డబ్బులు వసూలు చేస్తున్నట్టు ప్రజలు తెలిపారు,ఇలా చాలామంది బాధితులు ఉన్నట్లు సమాచారం ఉంది కాబట్టి అధికారులు ఇలాంటి వారిపై స్పందించి దొంగ బాబాలపై చర్యలు తీసుకోవాలి తెలిపారు.

## రైతుల సభ్యత్వ అవగాహనా సాధస్సు



**ధన్వాడ జూలై -30 (ప్రజా జ్యోతి):** ధన్వాడ మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామంలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో సింగల్ విండో సెక్రటరీ కె.వెంకట్రాములు అధ్యక్షతన ఎఫ్. సి. ఓ సభ్యత్వ అవగాహనా సాధస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎఫ్ సి ఓ లో సభ్యత్వం తీసుకున్న వారికీ వివిధ వ్యవసాయనికీ సంబంధించిన పరికరాలకు సబ్సిడీనీ పొందవచ్చని చెప్పారు. ప్రతి ఒక రైతు సభ్యత్వం పొందాలని చెప్పారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు తమ ఆధార్ కార్డు, పాసుబుక్ జీరాక్స్ 2000 సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యత్వని పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో సెక్రటరీ కె.వెంకట్రాములు, స్టాప్ శ్రీనివాసులు, సునీల్, నరేష్ గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజలు





**దేవరకద్ర జులై 30 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారము 9వ వార్షికోత్సవం సందర్భంగా భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదట ఆలయంలో అమ్మవారికి అర్చకులు హరి శంకర శర్మ అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో కలశాలతో గణపతి పూజా కార్యక్రమాలు పుణ్యా వచనము నవగ్రహ పూజలు భక్తితోనిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో



కన్నయ్య శెట్టి దంపతులు సాయిబాబా దంపతులు ఆనంద్ దంపతులు హరికాంత్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన కేజీబీవీ పాఠశాల విద్యార్థిని

– కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 30:** అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలంలోని కలగొట్ల గ్రామంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థిని పాముకాటుకు గురైన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి దాక్షాయిని కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. ఉదయము పాఠశాల ఆవరణంలో పాముకాటుకు గురైంది ఈ విషయాన్ని తోటి విద్యార్థులకు తెలపడంతో విషయాన్ని ఉపాధ్యాయులకు చేరవేశారు నాటు వైద్యం పసురు మందు కోసం బొంకూర్ గ్రామానికి తరలించారు అనంతరం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి విద్యార్థిని తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం ఇట్టి విషయంపై పాఠశాల ఎస్ఓ పరిమళను ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు,అట్టి విషయంపై అదనపు కలెక్టర్ నర్సింగరావు హాస్టలను సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారి కల సాకారం

– పండగ వాతావరణంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ: ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

– రేషన్ కార్డుతో సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**వనపర్తి ప్రతినిధి, జులై 30 (ప్రజా జ్యోతి):** అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతోపాటు, గృహలక్ష్మి పథకంతో అర్హులైన వారందరికీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వడమే కాకుండా గతంలో వారు తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేసి వారికే అండగా నిలిచిందన్నారు. యువత కోసం దాదాపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తు చేశారు. ప్రతి పేదవాడు నాణ్యమైన సన్న బియ్యం తినాలని ఆలోచనతో రేషన్ కార్డు కలిగిన పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని చెప్పారు. మిగిలిన పెండింగ్ స్కీం లను కూడా ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి బీసీలకు రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్నారని ఇందుకోసం కేంద్రంపై ఒత్తిడి కూడా తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఇప్పుడు ఖిల్లా ఘనపూర్ లో 3489 మంది లబ్ధిదారులతో 520 కొత్త రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం దాదాపు 10 ఏళ్లపాటు రేషన్ కార్డులను ఇవ్వడం విస్మరించిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని దీనికి లాస్ట్ డేట్ అనేది లేదని ఎప్పుడైనా అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రభుత్వ పథకాలను పొందడానికి సులువు అవుతుందని, కాబట్టి పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియతో పేదలు ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న వారికి లబ్ధి చేకూరనుందని చెప్పారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందడానికి రేషన్ కార్డు అవసరం కాబట్టి ఇప్పుడు రేషన్ కార్డుల పంపిణీ ద్వారా కార్డులు తీసుకున్న వారందరూ ప్రభుత్వ పథకాలను పొందవచ్చని కలెక్టర్ గుర్తు చేశారు. అందులో భాగంగానే ఈరోజు ఖిల్లాఘనుపూర్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, ఖిల్లా ఘనపూర్ మండల కాంగ్రెస్ నాయకులు విజయ్, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం

– ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంత ఇంటి కల

– దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

– ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు





**గోపాల్ పేట, జులై 30 (ప్రజా జ్యోతి):** ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కలలు గన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి నియోజకవర్గం ఏదుల మండలం చీర్కపల్లి గాంధీనగర్ కాలనీలో దేవరీ రేణుక నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గ మొత్తంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అవుతున్నాయని మరో 2000 ఇండ్లను అదనంగా మంజూరు చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మూడేళ్ల కాలంలో నియోజకవర్గంలో పూరిగుడిసె, రేకుల ఇల్లు, పాత మట్టి మిద్దెలు లాంటివి లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ఇంటి ఇబ్బందులు తొలగించి సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు. గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్, రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి, సురేష్ గౌడ్, బాలస్వామి, చీర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాములు, వెంకటస్వామి, రవి, కాశీం, రామకృష్ణ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.3కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం









**గద్వాల జూలై30(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్ మరియు వెపరైజర్‌కు సంబంధించిన మౌలిక నిర్మాణ పనులు,సీసీ రోడ్,సిటీ స్కాన్ రోగుల కోసం వేటింగ్ షెడ్ లను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు.రోగులకు అత్యవసర పరిస్థితిలో వైద్యము ఆక్సిజన్ వెంటనే అందించేందుకు 300 పడకలకు సరిపడా ఆక్సిజన్ ప్లాంట్‌ను టీఎస్ఎమ్ఐడీసీ ద్వారా రూ.2.65 కోట్లు ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగిందని,దీని ద్వారా ప్రాణాపాయ స్థితుల్లో ఉన్న రోగులకు తక్షణ సహాయం అందించడం సాధ్యమవుతుందని అన్నారు. రేడియాలజీ విభాగంలో సేవలు పొందేందుకు వచ్చే రోగులు,ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు వేచి ఉండేందుకు సిటీ స్కాన్ బ్లాక్ వద్ద నూతనంగా రూ.8.90 లక్షల వ్యయంతో వేటింగ్ హాల్ ను నిర్మించామని తెలిపారు.ఆసుపత్రి ఆవరణలో రూ.10 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు, భద్రతా ఫెన్సింగ్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచినట్టు వెల్లడించారు.మరో రూ.40 లక్షలు డీఎంఎఫ్‌టీ నిధుల కింద ఉపయోగించామని వివరించారు.ప్రస్తుతం ఆసుపత్రిలో 300 పడకలే ఉన్నప్పటికీ,దీన్ని 550 పడకల పెంచేందుకు ప్రతిపాదలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు మెరుగైన వైద్యం అందించే విధంగా వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు.అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సదుపాయాలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వం ఆధునిక వైద్య పరికరాలు,అత్యవసర సేవలు, శుభ్రమైన వాతావరణం కల్పించడంలో పూర్తి స్థాయిలో కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలోనే మొట్ట మొదటిగా గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేయడంతో ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులుకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రూ.2.65 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభంతో,ఆసుపత్రిలోని 300 పడకల వరకు ఉన్న రోగులకు అవసరమైనంత ఆక్సిజన్‌ను నిరంతరంగా అందించే సదుపాయం కల్పించబడిందని తెలిపారు. గతంలో అత్యవసర చికిత్స కోసం రాయచూర్ లేదా కర్నూల్ వంటి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని,ఇప్పుడు ప్రజలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య వసతులతో చికిత్స పొందుతున్నారని తెలిపారు.జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించడంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర,ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్,టీ.ఎస్.యం.ఐ.డి.సి డి.ఈ శ్రీనివాసులు,ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపి హాస్టల్‌లో సరైన సౌకర్యాలు లేక రోడ్డెక్కిన విద్యార్థులు

– అన్నంలో పురుగులు, ఫిల్టర్ నీటికి బదులుగా ఉప్పునీరు ఇస్తున్నారు

– 7 కిలోమీటర్లు నడిచిన విద్యార్థులు – విద్యార్థులను అడ్డుకొని హాస్టల్‌కు తరలించిన సిఐ, ఎస్ఐలు







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 30:** మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో సరైనటువంటి వసతులు లేకపోవడంతో విద్యార్థులు రోడ్డు ఎక్కారు.తమ సమస్యలను కలెక్టర్ కు వివరించేందుకు వెళ్లకుండా పోలీసులతో అడ్డగించారు.ఇదంతా జరగడానికి గల కారణం హాస్టలు యొక్క ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే,మరియు బిల్డింగ్ ఓనర్ సరైన సౌకర్యాలు పెట్టకపోవడంతో సమస్యలు వచ్చాయి.అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ చౌరస్తాలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో విద్యార్థులకు సరైనటువంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పాటు బాత్రూం బ్లాక్ కావడం జరిగింది,ఫిల్టర్ వాటర్ పెట్టడం లేదు,ఫిల్టర్ వాటర్ కి బదులుగా ఉప్పు నీళ్లు తాపుతున్నారు.పురుగుల అన్నం పెడుతున్నారు. అన్నంలో పురుగులు ఉన్నాయని టీచర్లకు చెబితే పురుగులు ఉంటే ఏమైతది చచ్చిపోతారా తినొచ్చు కదా నిర్లక్ష్యమైన సమాధానాలు చెబుతున్నారు.ఇదే అన్నం వాళ్ళ పిల్లలకు పెట్టొచ్చు కదా అని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.టీచర్లకు ఫిల్టర్ వాటర్ మాకు ఉప్పు నీలా?ఇదెక్కడి న్యాయం అంటూ,మేముంటేనే కదా టీచర్లు ఉండేది.మరి మేము లేకపోతే టీచర్లు జాబ్ చేసేవారా?అని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు.56 మంది విద్యార్థులు ఉదయం ఏడు గంటలకు టిఫిన్ చేసిన తరువాత గద్వాల కలెక్టర్ కార్యాలయానికి సమస్యలు చెప్పేందుకు రోడ్డు ఎక్కడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న అలంపూర్ సీఐ రవి బాబు,ఉండవెల్లి ఎస్ఐ శేఖర్,మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ విద్యార్థులను అడ్డుకొని వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది.విద్యార్థులను వాహనంలో ఎక్కించుకొని హాస్టల్ కి తరలించడం జరిగింది.మీ యొక్క సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరలోనే తీరుస్తామని ఉండవెల్లి తహసిల్దార్ ప్రభాకర్, మాడపాడు తహసిల్దార్ జోషి, సీఐ వాళ్ళు తెలపడం జరిగింది.

## ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేయరాదు: మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జులై30:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మద్దూర్ టౌన్ లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూరు పోలీసులు ఆకస్మితంగా వాహనాల తనిఖీలు నిర్వహించి ప్రజలను, కూలీలను, చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించాలి. ప్రజల రక్షణ,రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. బుధవారం ఉదయం మద్దూరు టౌన్ లో కూలీలను తరలిస్తున్న మూడు గూడ్స్ వాహనాలను పట్టుకుని జరిమానా విధించి వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ... రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రవాణా నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు,ఆటోలు,టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్ఐ తెలిపారు.

## అబ్బాయిపాలెంలో కొండచిలువ



**మరిపెడ, జూలై 30 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో ఒంటికొమ్ము సుధాకర్ రెడ్డి వ్యవసాయ భూమీలో కొండచిలువ కనిపించింది. బుధవారం వారి ట్రాక్టర్ డ్రైవర్ జినక మైసయ్య మామిడి తోటలో దుక్కి దున్నుతుండగా భూమిలో ఉన్న కొండచిలువ ఒక్కసారిగా ట్రాక్టర్ పై ఎగబాకింది. దీంతో ప్రాణ రక్షణ కోసం ట్రాక్టర్ తో తప్పించి చంపారు. ఈ కొండచిలువ గతంలో మామిడి తోటలో పశువులు,మేకలు,ఈ ప్రాంత రైతులు భయాందోళనలతో ఉండేవారు.ఈ కొండచిలువ చనిపోవడంతో ఊపిరి పీల్చు కున్నారు.

## ఉకల్ పాఠశాలకు బీరువా బహుకరించిన తొర్రూర్ లయన్స్ క్లబ్ సేవా తరుణి స్వచ్ఛంద సంస్థ

**– ఉకల్ హెచ్ఎం/ఎంఈఓ శ్రీనివాస్**




**రాయపర్తి జూలై 30 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలంలోని ఊకల్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి స్వచ్ఛంద సంస్థ వారు పాఠశాలకు బుధవారం బీరువాను బుదారపు పద్మ శ్రీనివాస్ దంపతుల కుమారులు వంశీకృష్ణ వరుణ్ జన్మదినం సందర్భంగా బహూకరించారు. జి.బాబురావు జన్మదినం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు అట్లాస్ పుస్తకాలను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు రాయపర్తి మండల ఎంఈఓ వెన్నంపల్లి శ్రీనివాస్ మరియు లయన్స్ క్లబ్ నుండి వేలూరు శారద, తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, కూన పద్మావతి, వేముల మంజుల, సాదుల అరుణ, ఉమాదేవి, సులోచన, అనురాధ ,సంధ్య, వరలక్ష్మి పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సేవ చేసే గుణం అందరికీ ఉండదు అతికొద్దిమందికి మాత్రమే ఉంటుందని, లైన్స్ క్లబ్ సేవాతరుని తొర్రూర్ వారికి ఎంఈఓ ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సంకూరి రాజు, సంధ్య, యాకయ్య ,రామ్మూర్తి ,విజయ కుమారి పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై వెంకటేశ్వర్ రావు





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా మల్లంపల్లి మండలకేంద్రంలో ఎస్సై సిహెచ్. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు.నార్కోటిక్ డాగ్,డాగ్ స్క్వాడ్ టీంతో నిషేధిత మత్తు పదార్థాలు, మొబైల్ సెర్చ్ డివైస్ ను ఉపయోగించి అనుమానితులను తనిఖీ చేశారు.వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను,నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టాలని అన్నారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

**– వైద్య ఆరోగ్య,పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో అధికారులు పనిచేయాలి**

**– జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**మరిపెడ, జూలై 30 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోబుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరిపెడ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల,తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వానకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అని నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి సబ్ సెంటర్‌ల వారిగా సిబ్బంది షెడ్యూల్ ప్రకారం వైద్యసేవలు అందించాలన్నారు. ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్,ఔట్ పేషెంట్ వివరాలను మందుల స్టోర్ గదిని,పరిసరాలను పరిశీలించి చికిత్స పొందుతున్న సిబ్బందితో అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క చదువుపై ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధతో సబ్జెక్టుల వారిగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధనలో అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా సమర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సిలబస్‌ను షెడ్యూల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు.అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించివారిలోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. వంటశాలను, స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో భోజనం సిద్ధం చేసి పిల్లలకు అందించాలని సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, సిబ్బంది హాజరు రిజిస్టర్ను తనిఖీ చేశారు. ప్రజలకు సర్టిఫికెట్లు ఇతర సేవలకు సంబంధించి సత్వరంగా వేగంగా సేవలు అందించాలని, తహసిల్దార్ కృష్ణవేణికి సూచించారు.



## లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా 'ఏరుకొండ రవీందర్ గౌడ్' ఎంపిక






**ఆత్మకూరు, జూలై 30 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా 'ఏరుకొండ రవీందర్ గౌడ్'ను ఎంపీక చేశారు. బుధవారం హనుమకొండలో ఐదవ ఇన్స్టాలేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దేశాయ్ ఆత్మకూర్ ఐదవ ఇన్స్టాలేషన్ కార్యక్రమం హనుమకొండలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. క్లబ్ అధ్యక్షుడిగా ఏరుకొండ రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నాగబండి శివప్రసాద్, కోశాధికారిగా బాదం వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. సమాజ సేవే ధ్యేయంగా కలిగిన ఏరుకొండ రవీందర్ గౌడ్ అధ్యక్ష పదవికి ఎంపికవడం ప్రతి ఒక్కరినీ ఆనందింపజేసింది. ప్రజలకు సేవ చేయడంలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, నిరంతర కృషి ఇప్పటికే ఆయన్ను ఒక విశ్వసనీయ నాయ కుడిగా ప్రజల్లో నిల బెట్టింది. పలు సేవా కార్యక్రమాల ద్వారా, సహృదయతతో నిరాడంబ రంగా ముందుండి నడిచే వ్యక్తిగా ఆయనకు పేరుంది. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య (డిస్ట్రిక్ట్ గవర్నర్), లయన్ ఎన్. సుధాకర్ రెడ్డి (ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్), లయన్ పి. హరికృష్ణ రెడ్డి (సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్), లయన్ సోమయ్య (జోన్ చైర్ పర్సన్), ఊరుకొండ రాజేందర్ (చార్టెడ్ ప్రెసిడెంట్), టీస్గిల్ కారు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. క్లబ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. "సేవ చేసేందుకు ఇది ఒక మంచి వేదిక. సమాజంలో అవసరమైన ప్రతి వ్యక్తికి సహాయం చేయడమే మా లక్ష్యం. బృందంగా పనిచేసి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడతాం," అని తెలియ జేశారు. ఈ కార్యక్రమం ఉత్తమ శ్రద్ధతో, అందరి ఉత్సాహభరిత సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. కొత్త నాయకత్వంతో దేశాయ్ ఆత్మకూర్ లయన్స్ క్లబ్ మరింత సేవా ప్రాధాన్యంతో ముందుకు సాగనుంది.

## పాత్రికేయులను సన్మానించిన బిజెపి నాయకులు

**కృతజ్ఞతలు తెలియజేసిన బిజెపి మాజీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్**



**భీమదేవరపల్లి ,జూలై 30 (ప్రజా జ్యోతి) :** మండలానికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులను బిజెపి మాజీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ముల్కనూర్ లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఐదు సంవత్సరాల పాటు పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో తన రాజకీయ ఎదుగుదలకు, రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడానికి మండల విలేకరులు అందించిన సహకారం ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులను ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాత్రికేయుల సేవలను కొనియాడిన ఆయన, ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమైనదని ఉద్ఘాటించారు. మండలంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు, పాత్రికేయులకు ఇండ్ల స్థలాల కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గండు సారయ్య, గద్ద రాజమణి, సమ్మయ్య, అంబీర్ కవిత, మార్పాటి అశోక్ రెడ్డి, మేకల రాజు, రాణాప్రతాప్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, సిద్దమల్ల రమేష్, బొజ్జపూరి పృథ్వీరాజ్, చొప్పరి నవీన్, అయిత సాయి తేజ, బండారి కరుణాకర్, ప్రదీప్ రెడ్డి, ములుగు సంపత్, అమరేందర్, శ్రీనివాస్,మహేష్, ఉదయ్, కాలేరు వికాస్, బిజెపి కార్యకర్తలు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

**చెన్నారావుపేట జూలై 30 (ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన స్మశాన వాటికను కొంతమంది ఆక్రమించుకొని దున్నుకున్న దాని గురించి నర్సంపేట ఆర్డిఓ కి వినతి పత్రము అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ పెద్దలు బర్ల దేవదాసు వినతిపత్రం ఇస్తూ 19 71లో అప్పటి కలెక్టర్ మాధవరావు ఇచ్చినటువంటి భూమి గత 50 సంవత్సరాలుగా మా గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను అధిస్థలంలో సమాధులు చేసే వారం అదే విషయం గురించి చెన్నారవుపేట గ్రామానికి చెందిన బొంత భూపాల్ బొంత కుమారు బొంత సురేష్ అనేవారు సమాధులను చెడగొట్టి భూమిని ఆక్రమించుకుని పంటలు వేస్తున్నారు అదే విషయం గురించి గతంలో ఆర్డీవో కి తాసిల్దార్ కి పలు వినతి పత్రాలు అందజేయడం జరిగింది అటు విషయం గురించి మాకు గ్రామస్తుల సమక్షంలో ఉన్నటువంటి భూమిని సర్వేయర్ ద్వారా సర్వే చేయించడం జరిగింది అయినా కూడా వారు అసైన్డ్ కమిటీ పట్టాలో లేకున్నా వారికి పట్టా ఇవ్వడం జరిగింది పలుమార్లు ఇదే విషయం గురించి అధికారులకు తెలియజేయడం జరిగింది కాబట్టి అట్టి వారి పట్టాలను వ రద్దుచేసి భూమిని మా యొక్క ఎస్సీ కాలనీకి అందించాలని ఆర్డీవో ని తాసిల్దార్ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కందిక సునీల్ కుమార్, నర్మెట సాంబయ్య .కన్నం ప్రభాకర్ .దళిత సంఘాల నాయకులు నర్మేట యాదగిరి. సాధు నర్సింగారావు. ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్ కుమార్. కందిక పృథ్వీరాజ్. ఆకులపల్లి రమేష్ .తీగల అశోక్ కుమార్ ఆకుల పెల్లి అజయ్. యూత్ ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్ ఆకులపల్లి కనకయ్య. ఆకలపల్లి సురేష్ బారపాక నవీన్. తదితరులు పాల్గొన్నారు.



## ఫామ్ ఆయిల్ పంటసాగుపై అవగాహన కల్పించాలి

**కెఎన్ బయోసైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీ సందర్శన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చుని రైతులకు అవగాహన కల్పించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సూచించారు. బుధవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ దగ్గరలోని కెఎన్ బయోసైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నర్సరీ విస్తీర్ణం ఎన్ని ఎకరాలు? నర్సరీలో ఎన్ని మొక్కలు పెంచారు? ఎన్ని నాటుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి? ఈ సంవత్సరం రైతులకు నాణ్యమైన మొక్కలు ఉన్నాయా?తదితర విషయాలపై జిల్లా ఉద్యాన అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం రైతులకు నర్సరీలో ఒక సంవత్సరం వయస్సు మొక్కలను పెంచి ఇవ్వగా,ఇంకా 1,17,000 మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఒక మొక్క 1.2 మీటర్ ఎత్తులో,12 ఆకులు కలిగి నాణ్యమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉద్యానవన అధికారి దండు సంజీవరావు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ ఎకరాల్లో నాటించాలని ఉద్యాన వన అధికారులకు ఆదేశించారు. నర్సరీ నిబంధనల మేరకు నాణ్యమైన మొక్కలను రైతులకు సకాలంలో అందించాలని, నర్సరీ నిర్వాహకులకు,నర్సరీ కంపెనీ వారికి కలెక్టర్ ఆదేశించారు. అన్నిరికార్డులు సిద్ధంగా ఉంచాలని నర్సరీ ఇంచార్జ్‌కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ ఇంచార్జ్ ఉద్యానవన అధికారి జే.శ్రీకాంత్,నర్సరీ నిర్వాహకుడు కర్ణాకర్, ములుగు,వెంకటాపూర్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ నవీన్ నాయక్, జైన్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా..

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి జూలై 30 ప్రజాజ్యోతి :** మండలంలోని వివిధ గ్రామాలలో ఆర్తులను అనాధలను నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ప్రజల మనసును చూరగొన్నారు. ఆర్థిక సహాయం అందజేసి మనసున్న మహారాజుగా పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్లో రాజరాజేశ్వర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రారంభించి తనకు వచ్చిన ఆదాయం నుండి నాలుగో వంతు పేద ప్రజలకు ఖర్చు చేస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అక్కడికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వారికి న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. బుధవారం మండలంలోని శివరామపురం, గట్టికల్, జగన్నాథ్ పెల్లి గ్రామాలలో వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను చికిత్స పొందింటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారి కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. దీనిలో భాగంగా గట్టిగల్లు గ్రామంలో ఇల్లందుల దుడయ్య కుటుంబ సభ్యులను పరామర్శిం చారు కుటుంబానికి 50 కేజీల బియ్యం నూనె క్యాన్లు అందించారు.అలాగే కొండూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంతో మృతి చెందిన వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అనిమిరెడ్డి, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పూస మధు, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి సంతోష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అయిత రామచందర్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, గట్టికల్ సర్పంచ్ వనజ లక్ష్మీనారాయణ, సింహాద్రి, ఎల్ల స్వామి, దాసరి శ్రీనివాస్, చందు లక్ష్మణ్ ఎండి యాకుబ్ జంపి, పీరని రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## జేబు దొంగలు అరెస్ట్





**శాయంపేట జూలై 30 ప్రజాజ్యోతి :** జేబుదొంగల ముఠాను అరెస్టు చేసిన పోలీసులు, ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల పొలిటికల్ ప్రోగ్రాంలో జరిగిన దొంగతనం విషయంలో ఎస్సై తన సిబ్బందితో మండలంలోని కొత్తగట్టు సింగారం వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని వెంబడించి పట్టుకొని ఎందుకు మమ్మల్ని చూసి పారిపోతున్నారని వారిని ప్రశ్నించగా మేము ఇటీవల జరిగిన కేటీఆర్ సభలో లో జేబు దొంగతనాలు చేశామని ఒప్పుకున్నారు. వారి వివరాలు హనుమకొండ లోని న్యూ రాయపుర కు చెందిన కాసుకుర్తి శివ, మలకపేట గ్రామానికి చెందిన బుస్స కుమార్, ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బండి కుమార్ గా తెలిపారు. వారి నుండి 35050 రూపాయలను రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలను రద్దీగా ఉండే ప్రదేశాలలో అప్రమత్తంతో ఉండాలని సూచించారు.

## జిల్లా ఫోటోగ్రఫీ సంఘంలో 14 లక్షల నిధులు గోల్ మాల్



**మరిపెడ,జూలై30(ప్రజాజ్యోతి) :** మరిపెడ మండల ఫోటోగ్రాఫర్ సంఘం కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో అధ్యక్షుడు జాటోతు నరేష్ అద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాట్లాడుతూ..ఈ మధ్య మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రఫీసంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పాత కమిటీ నుండి నూతన కమిటీకి బాధ్యత లుఇచ్చే క్రమంలో జిల్లాలోని నిధుల అవకతవకలు బయటపడ్డాయి. మహబూబాబాద్ జిల్లా సంఘంలో శాశ్వత సభ్యత్వ డబ్బులు మొత్తం 20 లక్షల నిధి ఉండగా పాత కమిటీ అధ్యక్షుడు ముందస్తు ప్రణాళిక లేకుండా కార్యవర్గ సమావేశంలో లావాదేవీలు చర్చించకుండ సొంత నిర్ణయం తో పిఎస్‌టిలు తమ సొంత కార్యక్రమాలకు వాడుకొని 14 లక్షల రూపాయలు కాజేశారని చెప్పారు. ఈ విషయంపై జిల్లా సంఘానికి ఫిర్యాదు చేశామని, మరిపెడ నుండి 40 మంది ఇందులో శాశ్వత సభ్యులు ఉండగా వారి డబ్బులను ఎట్టి పరిస్థితుల్లో వృధాకానివ్వ కుండా కాపాడుతామని ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మరిపెడ మండల ప్రధాన కార్యదర్శిబోడపట్ల లింగన్న, ఉపాధ్యక్షులు రవి, మాజీ అధ్యక్షులు బాదావత్ భద్రు, జిల్లా శాశ్వతసభ్యులురాజు, నరేందర్, సురేష్, సంపత్, మధుగణేష్, సుమన్, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో టొబాకో ఫ్రీ స్కూల్ ఛాలెంజ్ ర్యాలీ





**మంగపేట, జులై 30 ప్రజాజ్యోతి :** పొగాకు రహిత సమాజాన్ని సృష్టించడంలో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని మంగపేట మండల విద్యాశాఖ అధికారిని, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పొదేం మేనక అన్నారు. పొగాకు వాడడం వల్ల కలిగే దుష్పరిణామాల పట్ల అవగాహన పెంపొందించుకొని దానిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వీటిపట్ల విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి విద్యార్థులచే మండల కేంద్రంలో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా సిగరెట్లు, బీడీలు, తంబాకు, గుట్కాలు వాడటం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, దీనికి సంబంధించి అవగాహన కోసమై విద్యార్థులచే పోస్టర్లు కూడా తయారు చేయించడం జరిగిందని అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని చౌరస్తా నందు విద్యార్థులు పొగాకు వాడటం పట్ల కలిగే హానికర పరిణామాలు గూర్చి వీధి నాటకం ప్రదర్శించి అవగాహన పెంపొందించడం జరిగింది.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలసి పొగాకు రహిత సమాజం కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రాంతి, మాధురి దేవి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, నాగేందర్, సతీష్, చంద్రశేఖర్, నరసింహారావు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం అభివృద్ధిపై తీర్మానాలు



**జనగామ (కొడకండ్ల) జూలై 30 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు అధ్యక్షతన పాలక పాలకవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డులో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై, దేవరుప్పుల సబ్ మార్కెట్ యార్డులో చేపట్టవలసిన పనులు, పెద్ద వందర మండలంలో నాబార్డ్ గోదాం నిర్మాణం, అవుతాపురం గ్రామంలో గ్రామీణ గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ప్రతిపాదనలను స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి అందించనున్నట్లు చైర్మన్ నల్ల అండాలు తెలిపారు. మార్కెట్ యార్డుకు ఆదాయ మార్గాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈరెంటి సాయి కృష్ణ, డైరెక్టర్లు దేశగాని నాగరాజు, వలబోజు రమేష్, వనం మోహన్, బతుల వెంకన్న, నారెడ్డి వెంకట్ రెడ్డి, నామాల ఇదయ్య, నల్ల సత్యనారాయణ, కుందూరు మదన్మోహన్ రెడ్డి, ముత్యాల పూర్ణచందర్, బానోతు యాకుబ్, గిరగాని క్రాంతికుమార్, బుక్క సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

ఆలేరు, జూలై 30 (ప్రజా జ్యోతి): ఆలేరు పట్టణం ఒకటో వార్డుకు చెందిన నాగలక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ ఆలేరు మాజీ



ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అందజేసిన 50 కిలోల బియ్యాన్ని బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ అందజేశారు. బుధవారం లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన లక్ష్మి ఆకస్మిక మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆడెపు బాలస్వామి, బేతి రాములు, కుండే సంపత్, సారాబు సంతోష్ కుమార్, కటకం మల్లేష్, జంగా శ్రీధర్, బోట్ల పద్మ, పగడాల బాలరాజు, మోరిగాడి సుజాత, వెలగల వంశీ, మొరిగాడి బాలరాజు, బొట్ల రంజిత్, ఎస్.కె హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు యాదగిరి ఆకస్మిక మృతి

### యాదగిరి మృతదేహం వద్ద గొంగిడి మహేందర్ రెడ్డి సంతాపం

ఆలేరు, జూలై 30 (ప్రజా జ్యోతి): ఆలేరు పట్టణానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు, వడ్డెర సంఘం నాయకుడు దండుగుల యాదగిరి అనారోగ్యంతో మరణించగా విషయం



తెలుసుకున్న డిసిసిబి మాజీ చైర్మన్ బొమ్మిడి మహేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం యాదగిరి పార్థివదేహానికి నివాళులర్పించిన ఆయన యాదగిరి కుటుంబాన్ని పరామర్శి వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, నాయకులు బేతి రాములు, జూకంటి ఉప్పలయ్య, జింకల రామకృష్ణ, దయ్యాల సంపత్, చిమ్మి శివమల్లు, ఎండి ఫయాజ్, మర్ల సాయి తదితరులు ఉన్నారు.

## బహదూర్ పేట లో రేషన్ కార్డుల పంపిణీ

ఆలేరు, జులై 30 (ప్రజా జ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా



ఉందని ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏం ఎజాజ్ అన్నారు. బుధవారం ఆలేరు మున్సిపల్ పరిధి లోని ఆరో వార్డు (బహదూర్ పేట)లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వార్డ్ అధికారి లావణ్య, వార్డు అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్, కుళ్ళ నర్సింలు, అంగిడి ఆంజనేయులు, కుళ్ళ సిద్ధులు, వట్టిపల్లి సిద్దిరాజు, వట్టిపల్లి రాములు, కుళ్ల బిక్షపతి తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరూ బాధ్యత – ఎంపీడీఓ భాస్కర్

భూదాన్ పోచంపల్లి, జులై 30 (ప్రజాజ్యోతి): పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ బాధ్యత అని ఎంపీడీఓ ఆర్. భాస్కర్ అన్నారు. మండలంలోని గౌస్కొండ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్-2025 సర్వేలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయము, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో తడి ,పొడి చెత్త నిర్వహణ మరియు పారిశుద్ధ అలవాట్లపై సర్వే నిర్వహించారు. అదే విధంగా గ్రామంలోని స్వచ్ఛభారత్ లబ్ధిదారుల గృహాలను సందర్శించి వారి యొక్క మరుగుదొడ్ల వినియోగము, గృహాలకు సంబంధించిన తడి చెత్త ,పొడి చెత్త మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణ సంబంధించిన ప్రశ్నావళికి సంబంధించి సిబ్బంది వనజ, జుబేదా బేగం సర్వేను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ ఆర్. భాస్కర్, ఎంపీవో మజీద్, ఏపిఓ కృష్ణమూర్తి, జిల్లా ఎస్బిం కోఆర్డినేటర్స్ మురళి, టెక్నికల్ అసిస్టెంట్ మాధవి, పంచాయతీ కార్యదర్శి సరిత, గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంకెన్నాళ్లు...?

- నేతల్లో పెరుగుతున్న అసహనం
- దూరంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు
- గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి




బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పట్లో తేలేలా కనిపించకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలనుకున్న నాయకులు ఆశలు అడియాశలయ్యాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ రావడంతో స్థానిక నేతలు నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులకు కక్కలేక మింగలేక అనే పరిస్థితి ఏర్పడింది.

చింతలపాలెం జూలై 30 (ప్రజాజ్యోతి): తమ పార్టీ అధికారంలో ఉండగానే స్థానికంగా గెలిచి రాజకీయంగా నిలదొక్కుకోని సత్తా చాటుదామనుకున్న నాయకులు కూడా ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో ఉన్నారు. స్థానిక ప్రజా ప్రాతినిధ్యం లేకుండా ప్రభుత్వాధికారులే పాలన నడపడంతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ప్రజల సమస్యలను విని పరిష్కరించాల్సిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు లేకుండా పోవడంతో పాలన కేవలం అధికారుల చేతుల్లోనే పరిమితమైపోయింది. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు ప్రజలతో నేరుగా మమేకమయ్యే స్థాయిలో పనిచేస్తాయి. అభివృద్ధి పథకాలు, మౌలిక వసతులు, శుభ్రత, తాగునీరుఇవన్నీ స్థానిక సంస్థల ద్వారానే క్రమబద్ధంగా అమలవుతాయి. పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. సర్పంచుల పదవి కాలం ముగిసి నేటికి 19 నెలలు పూర్తి కావొస్తున్నా స్థానిక సమరం ఎప్పుడో తేలడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ల బిల్లును తీసుకువచ్చింది. బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ పై గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడం తో పాటు బీసీ రిజర్వేషన్ల అమలు కేంద్ర పరిధిలో ఉండడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం సందిగ్ధంలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం భయపడుతుందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికైనా ఎన్నికలు త్వరగా నిర్వహించి స్థానిక ప్రజా ప్రాతినిధ్యం ఉంటే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు.

## మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం.. షిరిడి సాయి కాలనీవాసుల శాపం

కోదాడ టౌన్, జూలై 30 (ప్రజాజ్యోతి): గత ఆగస్టు నెలలో వచ్చిన వరదలకు



కోదాడ పట్టణంలోని ఖమ్మం రోడ్డు లో గల శిరిడి సాయి కాలనీ పూర్తిగా మునిగిపోవడంతో జిల్లా కలెక్టర్.. రిస్క్ టీం. మున్సిపాలిటీ సిబ్బంది మొత్తం షిరిడి సాయి నగర్ లో పర్యవేక్షించారు.. మళ్లీ ముందస్తుగానే కోదాడ పెద్ద చెరువులోని గుర్రపు డెక్క తమ్మర వాగు బ్రిడ్జి దగ్గర ఆగడంతో జెసిపి సహాయంతో గుర్రపు డెక్క ను అక్కడ నుండి తొలగించి షిరిడి సాయి కాలనీ వాగులో పడేయడంతో మరల మొన్న పడ్డ కొద్ది వర్షానికి షిరిడి సాయి కాలనీలోకి వర్షపు నీరు రావడంతో అక్కడ స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు.. అసలు కోదాడలో షిరిడి సాయి కాలనీ ఉందా లేదా అనుమానాలు తలెత్తుతున్నాయని. ఇక్కడి మాజీ కౌన్సిలర్ డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తం చేసినారని ఆవేదన వ్యక్తం చేశారు.. శిరిడి సాయి కాలనీవాసులు ఒక కమిటీగా ఏర్పడి వాళ్ల



గోడు మీడియాకు వినిపించారు.. శిరిడి సాయి కాలనీలో 150 ఇండ్లు దాకా ఉన్నాయని అక్కడ కౌన్సిలర్ పట్టి పట్టనట్టు వ్యవరిస్తున్నారని.. మున్సిపాలిటీ సిబ్బందికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా గాని పట్టించుకునే నాధుడే లేడని.. రోడ్డు అవతల ఉన్న గుర్రపు డెక్క ను తీసి ఇటుపడేయడంతో ఇక్కడ నీళ్లు జామ్ అయితున్న గాని పట్టించుకునే నాధుడు లేడని. ఆ వాగును వెంటనే క్లీన్ చేయకపోతే ఇంటి పన్నులు కట్టమని కరెంటు బిల్లులు చెల్లించమని డిమాండ్ చేశారు.

## సమస్య మీది.. పరిష్కారం చూపే బాధ్యత మాది

### అందుకే ప్రత్యేక ప్రజావాణి : మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

### వృద్ధ దంపతుల పరిస్థితికి చలించి.. చెంతచేరి.. సమస్య ఆలకించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ, జులై 30,(ప్రజాజ్యోతి): పాలనా యంత్రాంగంలో మీ సమస్య ఏ



శాఖకు సంబంధించినదైనా పరిష్కారం చూపే బాధ్యత మాది అని.... అందుకే ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేశామని నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ అర్). బుధవారం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజులతో కలిసి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి నుండి వివిధ సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలగడప పరిధిలోని చిన్న క్యాంపుకు చెందిన వృద్ధ దంపతులు వైట్ల నరసింహారావు, దుర్గ మాంబ లు తమ సమస్యను తెలిపేందుకు రాగా నడవలేని వారి స్థితిని చూసి చలించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ వారి వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. తమ పేరిట ఉన్న 4ఎకరాల భూమిని, వేరే వ్యక్తులు వారి పేరిట మార్పించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ కన్నీటి పర్యంతం కావడంతో స్వయంగా ఎమ్మెల్యే వారి సమస్యను దరఖాస్తు రూపంలో నింపి, సబ్ కలెక్టర్ కు అందజేశారు. 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని దంపతులకు హామీ ఇచ్చారు. సమస్య పై ప్రత్యేక దృష్టి



పెట్టాలంటూ రెవెన్యూ అధికారులను కోరారు. నియోజకవర్గ ప్రజల సమస్య ఏదైనా ప్రజావాణి కార్యక్రమం వద్ద ప్రత్యేక అప్లికేషన్లు సిద్ధంగా ఉన్నాయని, సమస్య చెప్తే దరఖాస్తులు రెవిన్యూ సిబ్బందే నింపుతారని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తును సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ప్రజావాణిలో అందజేస్తే 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేస్తారన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగం పై భరోసా పెరుగుతుందని, అధికారుల్లో కూడా జవాబుదారీతనం పెరిగి తద్వారా మేలైన సమాజ నిర్మాణానికి పునాదులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జానీరెడ్డి, పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వర్లు, ఐబి డిఇ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత

వలిగొండ జులై 30( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కందుల శివాజీ ఒక చిన్న కంపెనీలో ఉద్యోగం చేస్తూ ప్రమాదవశాత్తు కంపెనీలో గ్యాస్ లీకేజ్ అయ్యి పేలడం వలన తన శరీరానికి గాయాలవ్వడంతో రామంతపూర్ లో మ్యాట్రిక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆయన ఆరోగ్య పరిస్థితిని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్య సహాయం అందించాల్సిందిగా



వైద్యులను కోరారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

చిట్యాల జులై 30(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల పట్టణంలోని శ్రీ రాజేశ్వరి గార్డెన్స్ లో



వెంబావి గ్రామ సీనియర్ నేత కల్లూరి మల్లారెడ్డి కుమార్తె మౌనిక-నవీన్ రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించినా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ ఛైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు వనమ వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, తెరట్టుపల్లి హనుమంతు, రాచకొండ కృష్ణయ్య, నర్రా మోహన్ రెడ్డి, చిట్యాల మండల సీనియర్ నేతలు, తదితరులు కూడా పాల్గొన్నారు.

## కబడ్డీ నూతన కమిటీకి ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన మండల కబడ్డీ క్రీడాకారులు

పెన్ పహాడ్ మండలం, జూలై 30 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నికలో అధ్యక్షులుగా



అల్లం ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శిగా నామ నరసింహారావు ఎన్నికైన సందర్భంగా పెన్పహాడ్ మండల కబడ్డీ క్రీడాకారులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కబడ్డీ క్రీడాకారులకు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసాని వీరేష్, మహేందర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బచ్చలకూరి రామకృష్ణ, బాదరబోయిన వెంకన్న, మర్రిపల్లి సీతారాం, రమేష్, వంశీ, ప్రవీణ్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## పిఏసిఎస్ లో బ్లాక్ మార్కెట్ యూరియా దందాపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి

### మాజీ ఎమ్మెల్యే నకిరేకల్ చిరుమర్తి లింగయ్య

చిట్యాల జులై 30(ప్రజాజ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం, వెలిమినేడు పిఏసిఎస్ లో బ్లాక్ మార్కెట్ యూరియా దందాపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన చైర్మన్ రఘుమారెడ్డి రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలనీ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా చిట్యాల మండలంలోని వెలిమినేడు పి ఏ సి ఎస్ ద్వారా రైతులకు ఇవ్వవలసిన యూరియాను అక్రమంగా ప్రైవేట్ కంపెనీకి విక్రయించిన ఘటనపై ఆయన చిట్యాల పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు, గత



సంవత్సర కాలం నుండి వెలిమినేడు పిఏసిఎస్ లో అనేక అవకతవకలు జరిగినట్లు ఆయన ఆరోపించారు. చైర్మన్ రఘుమారెడ్డి సొసైటీని భ్రష్టు పట్టించారని, బ్లాక్ మార్కెట్ యూరియా దందా వలన యావత్ తెలంగాణ రైతులు దుమ్మెత్తి పోతున్నారన్నారని మండిపడ్డారు. రైతులకు ఇవ్వవలసిన యూరియా నిల్వను చైర్మన్ రఘుమారెడ్డి ఆదేశాలతో డి ఈ ఎఫ్ ఏడి బ్ల్యూ అనే ప్రైవేట్ కంపెనీకి అక్రమంగా విక్రయించారని, ఇప్పటికే ఒక్క లోడ్‌కు 50 బస్తాల చొప్పున దాదాపు 1000 బస్తాలు ప్రైవేట్ సంస్థకు తరలించబడినట్టు ఆయన ఆరోపించారు. ఈ తతంగానికి కారణమైన అసలైన సూత్రధారులను పక్కకు నెట్టి, ఒక అమాయక అటెండర్ పై నేరాన్ని మోపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇది రైతులకు తీవ్ర అన్యాయం, వ్యవసాయ రంగంపై జరుగుతున్న దాడిగా ఆయన పరిగణించారు. రైతులకు ఉచితంగా లేదా సబ్సిడీ ధరకు ఇవ్వవలసిన యూరియాను ఇలా మాఫియాల దారిలో తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాననీ ఆయన అన్నారు. ఇప్పటికే రైతుబంధు నిలిపివేసిన ప్రభుత్వం, ఇప్పుడు యూరియాను కూడా వంచిస్తూ రైతులను దుర్భర స్థితిలోకి నెట్టి వేస్తోందనీ ఫైర్ అయ్యారు. దీనికి కారణమైన చైర్మన్ రఘుమారెడ్డి రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలనీ, ఈ అక్రమ వ్యవహారానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యేపై కూడా బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలనీ రైతులకు నష్టాన్ని తీరుస్తూ, యూరియా సరఫరా తక్షణమే పునరుద్ధరించాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, కూరెళ్ళ లింగస్వామి, ఆరూరి స్వామి, పెద్దబోయిన సత్తయ్య, బొబ్బలి శివశంకర్ రెడ్డి, బల్గూరి సైదులు, ఆగు అశోక్, బిక్షం, నాగేష్, వినయ్, లింగస్వామి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ కమ్మర్‌పల్లి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కమ్మర్ పల్లి జులై 30,ప్రజా జ్యోతి. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అన్నబంధు బాబురావు జన్మదిన పురస్కరించుకుని బుధవారం లయన్స్ క్లబ్ కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఆర్టీసి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయాడం జరిగింది, ఈసందర్భంగా కమ్మర్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లుక్కా గంగాధర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషల్ డైరెక్టర్ అన్నబంధు బాబురావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదల కోసం ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టేవారు, వారి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా గర్వంగా ఉంది,రానున్న రోజుల్లో వారి స్ఫూర్తితో లయన్స్ క్లబ్ కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడతామని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాలేపు నర్సయ్య, బద్దం రాజశేఖర్, పడిగేలా ప్రవీణ్, నోముల నరేందర్, సుంకరి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు




భిక్కనూరు జులై 30 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి ,ఎంపీసీ లలో ప్రవేశానికి ఈనెల 31వ తేదీ లోగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశం తెలిపారు.స్పాట్ అడ్మిషన్ ద్వారా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆయన చెప్పారు.అర్హులైన విద్యార్థులు ఈ ఒక్క అవకాశాన్ని వినియోగించుకొని తమ విద్య నైపుణ్యాల్ని పెంచుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని చెప్పారు.

## టీజీవిపి 13 వ ఆవిర్భావ దినోత్సవం



భిక్కనూరు జూలై 30 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రంలోని చౌరస్తాలో టీజీవిపి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షుడు భరత్ రాజ్ జెండా ఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కార్తీక్, భరత్ మరియు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు అధ్యక్షుడు భరత్ రాజ్ మాట్లాడుతూ విద్యాసంస్థలలో ఎటువంటి సమస్యలు ఉన్న పోరాటం చేస్తామని తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రాక



గాంధారి, జులై 30 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డి నియోజకవర్గం కు నేడు స్థానిక ఎమ్మెల్యే మదన్ మొహన్ రావు వస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. గాంధారి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల గాంధారి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హాజరు కావాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ గ్రామాల్లోని అత్యవసర సమస్యలపై నివేదిక సిద్ధం చేసుకుని ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో చర్చించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ఇదొక మంచి అవకాశం అని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జాతీయ ఓబీసీ మహాసభ గోడప్రతుల ఆవిష్కరణ

– సాప శివరాములు, నీల నాగరాజు



కామారెడ్డి ప్రతినిధి జూలై 30, (ప్రజాజ్యోతి) జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో గోడప్రతుల ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు శివరాములు, నాగరాజు లు మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్ట్ 7న గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైనా ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని బీసీ ఉద్యమ శక్తులను కలుపుకొని జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.10వ సారి జరిగే ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పది వేల మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారన్నారని,ఈ సభకు దేశంలోని అఖిల పక్ష రాజకీయ పార్టీల నేతలను,ఓబీసీ జాతీయ నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలిపారు.ఉదయం 10 గంటలకు గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ మహాసభకు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జాతీయ స్థాయిలో ఓబీసీలు ఎదుర్కొంటున్న డిమాండ్లపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,నీల నాగరాజు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్రబోయిన రాజేందర్ దోమకొండ మండల అధ్యక్షులు, పున్న లక్ష్మణ్, సిద్ధరాములు, యాదగిరి, కొత్తపల్లి మల్లన్న, గోవర్ధన్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భాగస్వామ్యంతోనే గ్రామీణ అభివృద్ధి





కమ్మర్‌పల్లి జులై 30,ప్రజా జ్యోతి. గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఒక్క కార్యాలయంలో మహిళలు భాగస్వామ్యం కావాలని అప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కేంద్ర ప్రభుత్వ పథకాల పర్యవేక్షక బృందం సభ్యులు సుధాకర్ రెడ్డి లోహిత్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అమీర్ నగర్ , డి సి తాండ గ్రామపంచాయతీల పరిధిలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన పథకాల అమలు తీరును పర్యవేక్షించడానికి విచ్చేసిన వీరు ఆయా గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న పనులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జిల్లా ఏపీడి ఓంపాల్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఈఈ రాజేశ్వర్, డిఈ రమేష్, ఎంపీఓ, %ఘ్రావీ% కుంట గంగాధర్, ఏపీఓ విద్యానంద్, వివిధ శాఖల మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## బాబురావు 69వ జన్మదినం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై30. బుధవారం బాన్సువాడ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు 69వ జన్మదిన సందర్భాగా బాన్సువాడ శ్రీరామ కాలనీలో రామ మందిరంలో 200ల మందికి అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అధ్యక్షులు బెజగం వెంకటరమణ టీచర్ మాట్లాడుతు అన్నం వితరణ పుణ్యకార్యమని, ధనికులకైనా, పేదవాళ్ళకైనా ఆకలి ఒకటేనని తెలియజేశారు. అధ్యక్షులతో పాటు కార్యదర్శి ఎం.ఏ.ఖలీద్ ,కోశాధికారి విశ్వేశ్వర్ లయన్స్ పెద్దలు అడ్వకేట్ లక్మారెడ్డి ,డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి ,కాచం శ్రీనివాస్ ,సిద్ధిప్రకాశ్ గారు,నక్కప్రవీన్ ,రామ మందిరం అధ్యక్షులు మురళి పంతులు తదితరులు పాల్గోన్నారు.

## పోతంగల్ కుర్ధు వంతెన అడ్డంకులు తొలగింపు

ప్రజాజ్యోతి కథనానికి అధికారుల తక్షణ స్పందన





గాంధారి, జులై 30 (ప్రజాజ్యోతి) గాంధారి మండలం పోతంగల్ కుర్ధు గ్రామ పంచాయతీ పరిధిలోని వాగుపై ఉన్న వంతెనకు అడ్డంగా పడిన భారీ వృక్షాలను అధికారులు తక్షణమే తొలగించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులో వరద ఉధృతి పెరిగి, వంతెనపైకి కొట్టుకువచ్చిన వృక్షాల వల్ల ప్రజలు, విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజాజ్యోతి ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు.కథనం ప్రచురితమైన వెంటనే స్పందించిన అధికారులు, జేసీబీలతో వృక్షాలను తొలగించి, రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. అధికారుల సకాల స్పందనపై గ్రామ ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మద్నూర్ మండలంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆకస్మిక తనిఖీలు





ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 30 మద్నూర్ మండలంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పర్యటించి పలు అభివృద్ధి, పర్యవేక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పర్యటనలో భాగంగా మద్నూర్ గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై నేరుగా రోగులు మరియు వైద్య సిబ్బందితో మాట్లాడి సమాచారం పొందారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వైద్య సిబ్బంది నిరంతరం నిరంతరం అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, సాధారణ మందులతోపాటు పాముకాటు మరియు ఇతర అత్యవసర మందులు కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, సానిటేషన్ పనులు నిరంతరం చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు.అనంతరం హండే కీలూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి,100 శాతం మార్కింగ్ చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా నిరంతరం పర్యవేక్షణ చేసి ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేసుకునేలా లబ్ధిదారులకు సహకరించాలని ఎంపీడీవోను ఆదేశించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించి, లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక మరియు మొరం సరఫరాకు ఏమైనా ఇబ్బంది కలిగితే వెంటనే ఎంపీడీవోకు మరియు తాసిల్దార్ కు తెలియజేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించి, త్రాగునీటిని క్లోరినేషన్ చేయాలని, డ్రైనేజీలలో నీరు నిలువ ఉండకుండా పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. పెద్ద ఎక్లారా గ్రామంలోని గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్, డివిజనల్ పంచాయతీ అధికారి సత్యనారాయణ, హౌసింగ్ డిఇ గోపాల్, తహసిల్దార్ ముజీబ్, ఎంపీడీవో, తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్ధిదారుల హర్షం



గాంధారి జులై 30(ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న షాదీ ముబారక్ పథకంలో భాగంగా బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా, చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ సహాయం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

## ముఖ గుర్తింపు ద్వారా పింఛన్ల పంపిణీ పరిశీలించిన ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 30 పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని తపాలా కార్యాలయంలో బీపీఎం పండరి ముఖ గుర్తింపు ద్వారా పింఛన్లను పంపిణి చేస్తున కార్యక్రమాన్ని ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి పరిశీలించారు. నూతన తపాలా సాంకేతికత ద్వారా వేలిముద్రకు బదులుగా ముఖ గుర్తింపు విధానాన్ని వినియోగించి చేయూత పింఛన్ల పంపిణీ చేపట్టారు. లబ్ధిదారులకు ఆధునిక సాంకేతికత ద్వారా వేగంగా, ఖచ్చితంగా సేవలు అందించేందుకు ఈ విధానం ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. ఇది సులభతర సేవల వైపుగా ఓ ముందడుగని పేర్కొన్నారు. పింఛన్ పొందిన లబ్ధిదారులు ఈ కొత్త విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో బీపీఎం పండరి, లబ్దిదారులు పాల్గోన్నారు.

## నిజాయితీ చాటుకున్న లేడీ కండక్టర్



కామారెడ్డి ప్రతినిధి జులై 30, (ప్రజాజ్యోతి) కామారెడ్డి ఆర్టీసీ డిపోకు చెందిన లేడీ కండక్టర్ సువర్ణ తన నిజాయితీని చాటుకున్నారు. బస్సులో మరిచిపోయిన బ్యాగును తిరిగి ప్రయాణికురాలకు అప్పగించారు .ఇట్టి ఘటన బుధవారం చోటుచేసుకుంది. కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జేబీఎస్ వరకు వెళ్ళింది. అందులో ఎక్కిన ఒక ప్రయాణికురాలు తన బ్యాగును బస్సులో మరిచి జేబిఎస్ లో దిగిపోయారు .బస్సులో ఉన్న బ్యాగును గమనించిన కండక్టర్ సువర్ణ దానిని తీసుకొని తన దగ్గర ఉంచుకున్నారు. బస్సు దిగిపోయినా ప్రయాణికురాలు తన వద్ద బ్యాగు లేదని కనుగుతినిపోయి తిరిగి బస్ స్టాప్ వద్దకు చేరుకున్నారు .అక్కడ ఉన్న కండక్టర్ ను సంప్రదించగా బ్యాగు తన వద్ద ఉందని చెప్పారు. బ్యాగులో నాలుగు తులాల బంగారం ,సెల్ ఫోన్ తో పాటు నగదు ఉండగా వాటిని ప్రయాణికురాలకు కండక్టర్ సువర్ణ అప్పగించారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ సువర్ణను పలువురు ప్రయాణికులు అభినందించి అక్కడ ఆమెకు మిఠాయిలు తినిపించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి పరీక్షలు



భిక్కనూరు జూలై 30 (ప్రజా జ్యోతి) భిక్కనూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించినట్లు... ఆప్తాల్మిక్ అధికారి రవీందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... కంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి చూపు మందగించిన వ్యక్తులకు అద్దాలు వాడాలని సూచించినట్లు పేర్కొన్నారు.తీవ్రమైన కంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులను ఆపరేషన్ నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి సిఫార్సు చేశామని తెలిపారు.అదే విధంగా వైద్యాధికారి యమీమా మాట్లాడుతూ..మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి బుధవారం మరియు శనివారం ఏడు ఉపకేంద్రాలలో వ్యాక్సినేషన్ చేయబడుతుందని, ఇందులో గర్భిణీలు, శిశువులు వృద్ధులకు కావలసిన వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని, వారికి అవసరమైన మందులు కూడా ఇస్తున్నామని ఆమె తెలిపారు.అన్ని రకాలుగా రోగులకు సేవలు అందించడానికి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యమీమా , వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

## నేడు ఎమ్మెల్యే నియోజకవర్గస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం



ఎల్లారెడ్డి జూలై-30 ( ప్రజా జ్యోతి) గ్రామాల్లో పరిశుభ్రత, మంచినీరు, వైద్యాధికారుల పర్యవేక్షణ, రేషన్ కార్డులు పంపిణీ, ఉచిత విద్యుత్, డ్వాక్రా గ్రూప్ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న చేయూత,ఇందిరమ్మ ఇండ్లపై నేడు ఉదయం 9 గంటలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.నియోజకవర్గంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు విధిగా గ్రామ పంచాయతీల నివేదికలతో సహా గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై సంపూర్ణ అవగాహనతో హాజరు కావాలని ఆదేశించడమైందని పేర్కొన్నారు.మిషన్ భగీరథ ఈఈ, డీఈ ఇంజనీర్లుడీఎల్‌పీఓ, కామారెడ్డి డీఎల్‌పీఓ, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎంపీడీఓలు, ఎంపీఓలుహౌసింగ్ ఏఈలు, డీఈలుజిల్లా హౌసింగ్ పీడీ, ఉచిత విద్యుత్ పంపిణీ వ్యవస్థ పేద ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడుతుంది. ఈ పథకం అమల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటి వివరాలతో హాజరుకావాలని తెలిపారు. పల్లెల్లో వర్షాకాలం సీజన్లో వచ్చే వ్యాధుల నిరోధానికి ఏరకమైన ముందస్తు చర్యలు చేపడుతున్న విషయాలను తెలియజేస్తూ వివరాలతో హాజరుకావాలని వైద్య సిబ్బందిని అధికారులను కోరడమైందని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని అంశాలపైసమగ్రంగా చర్చించి, వాటి పురోగతిని కావలసిన అత్యవసర నిధుల విషయంపై సమీక్షిస్తారు. సంబంధిత శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశించడం జరిగిందని ఎమ్మెల్యే క్యాంప్ సిబ్బంది తెలియజేశారు.

## మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన





భిక్కనూరు జులై 30 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను బుధవారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం వేగవంతంగా చేసుకోవాలని ఆయన సూచించారు ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు . తదనంతరం గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, సెక్రటరీ లక్ష్మి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి చేరిక

సదాశివనగర్ జులై 30 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం మల్లుపేట గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్, మాజీ గ్రామ రైతుబంధు అధ్యక్షుడు ఆకారం హనుమాన్లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం ఉమ్మడి మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, లాంటి పథకాలు అమలు చేశారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సరిగా అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. గతంలో పేదలకు సర్కార్ దావఖానాలో ఉచిత ప్రసూతి చేసి కెసిఆర్ కిట్టు అందజేసి సర్కారు వాహనంలో ఇంటి వద్ద దించేవారని అటువంటి సౌకర్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలే ప్రజలకు శ్రీరామరక్షని అందుకే మళ్ళీ టిఆర్ఎస్ లోకి చేరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, జిల్లా బీసీ నాయకులు సాయా గౌడ్, మల్లు పెట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో అలసత్వం వహించే క్షేత్రస్థాయి అధికారులపై శాఖాపరమైన చర్యలు తిసుకుంటామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు





**సిద్దిపేట జిల్లా జూలై 31(ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామాలలోని ఇందిరమ్మ ఇండ్లహనిర్మాణాలు, మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బీసీ, ఎస్సీ, వసతి గృహాలు, పిఎసిఎస్ లో యూరియా విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిఎసిఎస్ ఆధ్వర్యంలో విక్రయిస్తున్న యూరియా క్రయవిక్రయాలకు సంబంధించిన దస్త్రాల నిర్వహణ కొనసాగించకపోవడం పట్ల సీఈఓ పైయి ఆగ్రహ వ్యక్తం చేశారు. యూరియా విక్రయాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా విక్రయాలలో పారదర్శకత వహించాలన్నారు. అధికారుల విధి నిర్వహణలో ఇలాంటి సడలింపులు ఉండబోవు అన్నారు. ఇంటి నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి దసరా నాటికి గృహప్రవేశాలకు ఏర్పాట్లు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. వివిధ రకాలైన అనారోగ్య సమస్యలతో వచ్చే వారితో వైద్యులు సరియైన వైద్య సేవలు అందించాలన్నారు. వసతిగృహాలలో మురుగునీటి కాలువలను శుభ్రం చేయించాలని వార్డన్లకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.

## తోగుట మండల రైతులకు సరిపడా యూరియాను అందించాలి

### – సోసైటీ చైర్మన్ కన్నయ్య హరికృష్ణ రెడ్డి




**తొగుట జూలై 30( ప్రజా జ్యోతి):** రైతులకు సరిపడా యూరియాను అందించకపోతె రైతుల పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతాం. తొగుట మండలంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి రైతులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎరువులను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మండలంలో డిమాండ్ కు సరిపడా సప్లై చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పంటలకు సరైన సమయంలో ఎరువులు పంటకు అందించకపోతే రైతులు దిగుబడి తగ్గి నష్టపోవడం జరుగుతుందన్నారు. అధికారులు వెంటనే స్పందించి తొగుట మండలానికి కావలసిన యూరియా అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేయడానికి వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పంటలకు ఎరువులు వేసే సమయంలో రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులను యూరియా వాడొద్దని సూచించడం బాధాకరమన్నారు. రైతులు దుక్కి దున్నకముందే రైతు వేదికలలో సమావేశం, వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా రైతులకు అవగాహన కల్పించి ఉంటే రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఏర్పాటు చేసుకునేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నారాయణరెడ్డి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ రాకతో సిద్దిపేటలో హరీష్ రావ్ దుకాణం బంద్

### – సిద్దిపేటలో హరీష్ రావ్ అబద్దలకు కాలం చెల్లింది

### – మంత్రి వివేక్ పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం ఖబర్దార్ హరీష్ రావ్

### – చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**ప్రజాజ్యోతి చిన్నకోడూరు జులై 30** గత అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో తనకు ఎదురులేదన్న హరీష్ రావ్ కు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి దెబ్బకు చావు తప్పి కండ్లు లోట్టబోయినట్టు అయింది అని చిన్నకోడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆధారణన మరియు గనులు %ఽ% కార్మిఖ శాఖ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుంటే రాబోయే రోజుల్లో తనకు ఎక్కడ ఇబ్బంది అవుతుందో అని గమనించిన హరీష్ రావ్ మరోసారి తన అబద్దాలతో సిద్దిపేట పర్యటన రేషన్ కార్డుల పంపిణి లో వున్నా మంత్రి వివేక్ గారిని ఉద్దేశించి మల్లన్న సాగర్ దండుగ అన్నాడని అతనికి దిమాక్ పనిచేస్తాలేదని బలుపు మాటలు మాట్లాడిన హరీష్ రావ్ మాటలను తీవ్రంగా ఖండించారు 30 ఏండ్లుగా సిద్దిపేటను పాలిస్తున్న మామ అల్లుండ్లు తమకు కమిషన్ వచ్చే పనులకు మాత్రమే పెద్దపిటా వేసారు తప్ప నియోజకవర్గ ప్రజలకు వొరగబెట్టింది ఏమి లేదన్నారు అంతేకాకుండా నియోజకవర్గం లో రెండు ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతంగా ఒక నాయ నిజాంలాగా పోలీస్ పహారాల మధ్య రైతుల భూములు గుంజుకొని ప్రాజెక్టులు నిర్మించి ఈ రెండు ప్రాజెక్టు లా ద్వారా నియోజకవర్గం లో వున్నా అన్ని చెరువులకు, కుంటాలకు కాలువలు తవ్వి చెరువులు నింపకుండా రైతులను ముంచింది మీరు కాదా అని ప్రశ్నించరు ఇంకోసారి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి గారిపై అవకులు చావకులు పిలిస్తే చూస్తూ ఊరుకోమని మా కార్యకర్తలు, నాయకులతో హరీష్ రావ్ ఇల్లు ముట్టడిస్తామని, నియోజకవర్గం లో ఎక్కడ తిరుగనివ్వమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ , వివిధ గ్రామాల అధ్యక్షులు గొట్టిపర్తి చందు,మంద శ్రీకాంత్, మెట్ల అజయ్,బెజ్జంకి అనిల్, వేణుగోపాల్, మల్లేష్, సంపత్, ఏగుర్ల మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్థానిక ఎన్నికల్లో గెలుపు మాదే

- ప్రజల దృష్టి మళ్ళించేందుకు బిఆర్ఎస్ కుట్ర
- డెవలప్మెంట్ విజన్ ఉన్న లీడర్ ఎమ్మెల్యే
- విజయ డైరీ డిడి కార్యాలయం తరలిపోలేదు
- బిఆర్ఎస్ హయాంలో ఎన్ని ఆఫీసులు తరలిపోయాయో చెప్పాలి
- మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ డిమాండ్



**మెదక్ (ప్రజాజ్యోతి)** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ డెవలప్మెంట్ విజన్ ఉన్న లీడర్ అని, విజయ డైరీ డిడి కార్యాలయం తరలిపోయిందని బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ లు తెలిపారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రజల దృష్టి మళ్ళించేందుకు బిఆర్ఎస్ నేతలు కుట్ర చేస్తున్నారని, వారి కుట్రలను పటా పంచలు చేసే రోజులు ముందున్నాయన్నారు. రూ 55 కోట్ల తో త్వరలో మెదక్ పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వారు తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో ఎన్ని కార్యాలయాలు సిద్ధిపేట కు సంగారెడ్డి కి తరలిపోయాయో బిఆర్ఎస్ శ్రేణులు చెప్పాలని డిమాండ్ చేశారు. మెదక్ నుంచి తరలిపోయిన కార్యాలయాలను మెదక్ కు తీసుకువచ్చేలా ఎమ్మెల్యే రోహిత్ రావ్ కృషి చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అబద్దాలు మానుకొని మెదక్ అభివృద్ధి పై సలహాలు ఇస్తే గౌరవిస్తామని, ఏది పడితే అది మాట్లాడితే సహించబోమని వారు హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఈ సమావేశం లో మెదక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యం గౌడ్, లింగం,లక్ష్మి నారాయణ,కొర్వి రాములు, వసంత్ కుమార్, అవారి శేఖర్, సమీ, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్,హంజద్, భానీ, నిఖిల్ తదితరులు ఉన్నారు.

## డాన్ బాస్కో స్కూలు బస్సును అడ్డుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు

- సమయపాలన పాటించక విద్యార్థులు రెండు పీరియడ్లు నష్టపోతున్నారని తల్లిదండ్రుల ఆవేదన
- పాఠశాల యాజమాన్యం వచ్చే వరకు గ్రామంలోనే స్కూల్ బస్సు
- బస్సు సామర్థ్యానికి మించి విద్యార్థుల సంఖ్య
- అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని నిలదీత
- నిబంధనలు పాటించని జోగిపేట డాన్ బాస్కో పాఠశాల యాజమాన్యం
- ఫీజులు ఆలస్యమైతే విద్యార్థులను నిలబెట్టే యాజమాన్యం వసతుల కల్పనలో నిర్లక్ష్యం





**అందోలు, జూలై 30, (ప్రజాజ్యోతి):** విద్యార్థులను పాఠశాలకు తీసుకువెల్లడానికి గ్రామంలోకి వచ్చే ప్రయివేటు పాఠశాల బస్సును బుదవారం విద్యార్థుల తల్లిదండ్రులు అడ్డుకున్నారు. మండలంలోని కన్సాన్ పల్లి గ్రామం నుండి సమీప జోగిపేట పట్టణంలో గల సెయింట్ డాన్ బాస్కో పాఠశాల కు 20 మంది విద్యార్థులు చదువుకోవడానికి వెళుతున్నారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభమైనప్పటి నుండి విద్యార్థులను తీసుకువెళ్లడానికి వచ్చే స్కూల్ బస్సు సరైన సమయానికి రాక విద్యార్థులు రెండు పీరియడ్లు మిస్ అవుతున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పడంతో బుధవారం గ్రామానికి ఆలస్యంగా వచ్చిన స్కూల్ బస్సును తల్లిదండ్రులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. పాఠశాల యాజమాన్యంతో మాట్లాడే వరకు తమ పిల్లలను పాఠశాలకు పంపించేది లేదని బస్సును నిలిపివేశారు. విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం హుటా హుటిన గ్రామానికి చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. నెల రోజులుగా తమ గ్రామానికి వచ్చే పాఠశాల బస్సు సరైన సమయానికి రావడం లేదని ఏ రోజు.. ఏ సమయానికి వస్తుందో.. తెలియడం లేదని, ప్రతిరోజు ఒకటి లేదా రెండు పీరియడ్లు మిస్ అవుతున్నట్లు తమ పిల్లలు చెబుతున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ ను నిలదీశారు. వేల రూపాయలు చెల్లించి తమ పిల్లలను మీ పాఠశాలలో చదివిస్తున్నామని, ప్రతిరోజు ఇలా బస్సు ఆలస్యంగా వస్తే తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందని ప్రశ్నించారు. బస్సు ఎప్పుడు వస్తుందో తెలియక తమ పిల్లలతో పాటు తాము రోడ్డుపైనే వేచి ఉండాల్సి వస్తుందని, ఒక్కోసారి ఉదయం ఏడు గంటల నుంచి తొమ్మిదిన్నర వరకు బస్సు కోసం వేచి చూస్తున్నామని, తమ పనులను సైతం వదులుకోవాల్సి వస్తుందని వాపోయారు.

**తప్పు యాజమాన్యానిదైతే నింద డ్రైవర్ల మీద**

ఒకే బస్సును రెండు రూట్లలో తిప్పడం, ఉదయం 7 గంటలకే బస్సు ప్రారంభించి ఐదు ఆరు గ్రామాల పిల్లల్ని ఒకే బస్సులో తీసుకురావడం, పరిమితికి మించి విద్యార్థులను బస్సులో నింపడం వంటి చర్యలకు పాల్పడుతున్న యాజమాన్యం డ్రైవర్లు ఆలస్యం చేయడం వల్లే ఈ పరిస్థితి నెలకొంటుందని బుకాయించే ప్రయత్నం చేయగా.. సమస్యకు డ్రైవర్లే కారణమంటూ బస్సు డ్రైవర్ల పై ఒత్తిడి తేవద్దని ఆ ఒత్తిడిలో డ్రైవర్లు బస్సు వేగంగా నడిపితే అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని తల్లి తండ్రులు నిలదీశారు.

**ప్రత్యామ్నాయ హామీతో వెనక్కి తగ్గిన తల్లి తండ్రులు**

పాఠశాల యాజమాన్యం అసంబద్ధమైన సాకులు చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల తమకు తమ పిల్లలు ఏ ఇబ్బందిలేకుండా బాగా చదువుకోవాలని, బస్సులో ఒకరి మీద ఒకరిని కూర్చోబెట్టి తీసుకువెళ్లకూడదని, పాఠశాలలో జరిగే తరగతులు నష్టపోవద్దనే తమ డిమాండ్లను తెలిపారు. పరిస్థితిని అంగీకరించిన యాజమాన్యం విద్యార్థులకు జరుగుతున్న ఇబ్బంది దృష్యా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులు ఒక్క పీరియడ్ కూడా నష్టపోకుండా చూస్తామని అందుకు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు రెండు మూడు రోజుల్లో చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల యాజమాన్యం ఖచ్చితమైన హామీతో తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపించారు.

**చదువు'కొనడం' సమస్యగా మారి..**

చదువుకోవడానికి చదువును 'కొంటున్న' రోజులు ఇవి. తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే సదుద్దేశంతో సమీపంలోని పట్టణాల్లో ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపి చదివిస్తున్నారు. ఆర్థిక సమస్యలు ఎన్ని ఉన్నా తమ పిల్లలను బాగా చదివించాలనే సంకల్పంతో ఆర్థిక భారాన్ని మోస్తున్నారు తల్లిదండ్రులు. వేల రూపాయలు వెచ్చించి ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలకు పంపిస్తుంటే దాన్ని ప్రైవేట్ పాఠశాలలు సొమ్ము చేసుకుంటున్నాయి. సామర్థ్యానికి మించి బస్సుల్లో విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్లడం, దూర ప్రాంతాల నుంచి ఎక్కువ గ్రామాల విద్యార్థులను పాఠశాలకు చేరవేయడానికి ఒకే బస్సును ఉపయోగించడం వంటి అసంబద్ధ ధోరణులు అవలంబిస్తున్నాయి ప్రైవేటు పాఠశాలలు. తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని తల్లిదండ్రులు ఆరాటపడుతున్నా ప్రైవేటు పాఠశాలల తీరుతో తల్లిదండ్రులు సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాం

- సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత
- మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించడంలో రాజీ పడొద్దు
- పశు వైద్య సేవలు విస్తృత పరచాలి
- కుచన్‌పల్లిలో నూతన రేషన్ కార్డులు పంపిణి
- మధ్యాహ్న భోజనం పరిశీలన
- పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**హవెలి ఘన్ పూర్ (మెదక్ ప్రజాజ్యోతి )** సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం హవేలీ ఘన్పూర్ మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ముందుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తహసిల్దార్ సింధు రేణుక, ప్రజా ప్రతినిధులు తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, మెదక్ నియోజకవర్గ శాసనసభ్యుల ఆధ్వర్యంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆ రోజు నుంచి ఇప్పటివరకు ప్రతి మండలంలో రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందని తెలిపారు. హవేలీఘన్పూర్ మండలంలో అర్హత కలిగిన వారికి 650 రేషన్ కార్డులు అందించడం జరిగిందని, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు 1917 మందికి చేయడం జరిగిందన్నారు. కుచన్ పల్లి గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,33 మందికి ఇవ్వడం జరిగిందని, కొత్తగా కుటుంబ సభ్యుల పేరు నమోదు కొరకు 114 చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులలో భాగంగా అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తదనుగుణంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని రేషన్ కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందు బాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం కలెక్టర్ కుచన్ పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో వసతులు , పిల్లల సామర్థ్యాలు, నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పశు వైద్యశాలను ఆయన తనిఖీ చేశారు. పశువైద్య శాలలో డాక్టర్లు అందుబా టులో ఉండాలని కాలాను గుణంగా పశువులకు వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండి వ్యాక్సినేషన్ అందించాల న్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్,జూలై30,( ప్రజా జ్యోతి)** రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సాకలి ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దెల రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి రూ 2500 ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నిలం హరి బాబు తదితరులు ఉన్నారు.

### నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐపిఐడి బాబురావు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**కల్హే ర్. 30. జూలై ప్రజా జ్యోతి** నారాయణఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీ దత్తాత్రేయ మందిరం సమీపంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఐపిఐడి బాబురావు పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టి సుమారు 100 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు భవాని గ్రాఫిక్స్ రాజు, అమ్రేజ్, టీచర్ మహేష్ కుమార్, కాశీనాథ్ పటేల్, శేఖర్, ముద్దే సర్, వెంకట్రావ్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సామాజిక సేవలలో భాగంగా ఇలా ప్రజలకు తోడుగా ఉండే కార్యక్రమాలు అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.

# కాంగ్రెస్ పాదయాత్రను విజయవంతం చేయండి

- ఎమ్మెల్సీ శంకర్ నాయక్
- పాదయాత్ర నేడు పరిగి నియోజకవర్గం నుండి ప్రారంభం
- రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ నెల 31 నుంచి ఆగస్టు 6 వరకు పాదయాత్ర
- పాదయాత్రలో పాల్గొనున్న పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**పరిగి, జూలై 30 (ప్రజాజ్యోతి) :** జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ నెల 31 నుంచి ఆగస్టు 6 వరకు పాదయాత్ర చేపట్టనున్నారని. ఈ పాదయాత్రలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు. నేడు పరిగి నియోజకవర్గంలో ప్రారంభమయ్యే కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్రస్థాయి ముఖ్య నేతలు, సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోళ్ల సొంతింటి కల సాకారం





**దౌల్తాబాద్ జులై 30 (ప్రజా జ్యోతి) :** ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగం వీరన్న మాజీ ఎంపీటీసీ మంజుల దస్తప్ప అన్నారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అచ్చుకట్ల మైముదా బేగం ఈడిగి జ్యోతిలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ అందించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదింటి వారికి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ప్రవేశ పెట్టే ఏ పథకమైన ప్రజలకు అందుతాయన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పేదలకు తగిన న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ గౌడ్, ఎల్లప్ప, ఆలేటి సాయిలు, అంజి గౌడ్, ఎండీ షఫీ,తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయించండి

- సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ జులై 30(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి ప్రజల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన శ్రీధర్ ముదిరాజ్ వద్ద నుండి మోసపోయిన బాధితులకు న్యాయం చేయించాలని నేడు సిపిఐ నాయకులు జీడిమెట్ల గడ్డం మల్లేష్ బాధితులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వ హాయంలో కొంతమంది ప్రభుత్వ మరియు ప్రజాప్రతినిధుల సంబంధాలను చూపి డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి అమాయక ప్రజల వద్ద నుండి లక్షల రూపాయలను వసూలు చేయడం నేడు అది నకిలీగా తెలియడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున ఈ వ్యవహారం వెనకాల ఉన్న వారందరినీ పట్టుకొని చట్ట ప్రకారం మోసపోయిన బాధితులకు సహాయం చేయాలని, వారికి సాయం అందింతవరకు సిపిఐ మద్దతుగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ బాధితులకు చట్ట ప్రకారంగా న్యాయం జరిగేలా చూస్తానని, ఇంకెవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్ రావు, సిపిఐ నాయకులు మధు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# అంజనాద్రి ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ని ప్రారంభం

ప్రారంభించిన మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్ జూలై 30 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్‌లో డాక్టర్ రమ్య రెడ్డి మరియు డాక్టర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి అంజనాద్రి ఆయుర్వేదిక్ హాస్పిటల్ ని ప్రారంభించిన మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి. అనంతరం పున్నారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వైద్యము అందుబాటు ధరల్లో ఉండే విధంగా వైద్య సేవలు అందించాలని యాజమాన్యానికోరటం జరిగినది. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, మరలింగ, పవన్,హర్భజన్ సింగ్, శ్రీనివాస్ గౌడ్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. రైతుల ప్రాణాలతో చెలగాటం!

హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని







**పరిగి, జూలై 30 (ప్రజాజ్యోతి) :** 11000 కేవీ విద్యుత్ లైన్ ప్రమాదకరంగా ముడివేసి, రైతుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టిన కాంట్రాక్టర్, విద్యుత్ శాఖ ఏఈ, డిఈ నిర్లక్ష్య వైఖరిపై హెచ్ఆర్ పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సైని ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలో కుల్కచర్ల మండలంలో ముజాహిద్ పూర్ సమీపంలోని సయ్యద్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చాకల్ పల్లి తండా వద్ద, రైతులు నార్య నాయక్, ఝాంప్యా నాయక్ తోపాటు నర్సింలు తదితరులు తమకు సంబంధించిన సాగు భూమిలో (పంట పొలాల్లో) విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ ద్వారా వేసిన 11000 కేవీ విద్యుత్ లైన్ నిర్వీర్యంగా నిలిచింది. ఈ హైటెన్షన్ లైన్‌ను స్థంభాలపై పూర్తి స్థాయిలో లాగకుండా, స్థంభం సగ భాగం వరకు మాత్రమే ముడివేసి వదిలేయడం వల్ల రైతులు భయాందోళనకు గురవుతున్నారని, ఇప్పటి వరకు ఈ తీగల కారణంగా వరి నాట్లు వేయలేక పోతున్నామని రైతులు వాపోతున్నారని హుస్సైని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు . ట్రాన్స్ఫార్మర్ మెయిన్ స్థంభానికి వేసిన గయ్ వైర్ (సపోర్ట్ వైర్)కి "స్ట్రేన్ ఇన్సులేటర్" వేయకుండా నాసిరకంగా పనులు చేస్తూ ఎక్కువ కమిషన్లు మిగుల్చుకోవడానికి కాంట్రాక్టర్లు ప్రయత్నిస్తూ రైతుల తోపాటు మూగజీవాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, అంతేకాకుండా రైతుల నుండి వేల రూపాయలు కావాలని కాంట్రాక్టర్ డిమాండ్ చేస్తున్నాడని రైతులు తెలిపారని హుసైని అన్నారు. ఈ విషయమై ఏఈ ని అడగగా మేము కాంట్రాక్టర్లకు క్లియర్ గా చెప్పాము ఏ రైతు దగ్గర నుంచి డబ్బులు తీసుకోకూడదని అన్నారని కాని వారి పద్ధతి మారడం లేదని, కావున ఉన్నత అధికారులు ఇలాంటి ఘటనల పై దృష్టి సారించి ఇలా రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ల లైసెన్సులు రద్దు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని హుస్సైని అన్నారు. గత 20 రోజులుగా రైతులు పలుమార్లు సంబంధిత విద్యుత్ శాఖ కుల్కచర్ల ఏఈ, పరిగి డీఈలను సంప్రదించినా, వారు నేడు, రేపు అంటూ కాలయాపన చేస్తూ తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని బాధితులు వాపోతున్నారని హుస్సైని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 'మాది రైతుల ప్రభుత్వము' అని పదే పదే చెప్పడమేగాని, క్షేత్ర స్థాయిలో అధికారుల తీరు చూస్తే అది కేవలం పేపర్ స్టేట్మెంట్లకే పరిమితమా? అనే ప్రశ్నలు రైతుల మధ్య ఉత్పన్నమవుతున్నాయి అని, అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుంటే, రేపు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదీ అని హుస్సైని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయమై సంబంధిత ఉన్నత అధికారులకు, జిల్లా కలెక్టర్ కి త్వరలో హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ ద్వారా పిటిషన్ ఇవ్వడం జరుగుతుందని హెచ్ ఆర్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సైని అన్నారు.

# ఏటీయంఏ కమిటీ చైర్మన్‌గా కక్కులూరి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి
- ఏటీయంఏ కమిటీ నూతన భవనానికి రూ.25 లక్షల వ్యయంతో త్వరలో శంకుస్థాపన-టీఆర్ఆర్





**పరిగి, జూలై 30 (ప్రజాజ్యోతి) :** పట్టణ కేంద్రంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో బుధవారం ఏటీయంఏ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కమిటీ పరిగి చైర్మన్‌గా కక్కులూరి శ్రీనివాస్ రెడ్డి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డి తోపాటు పాలకవర్గ కమిటీ సభ్యులుగా ప్రమాణం చేసిన ఇతర సభ్యులను ఎమ్మెల్యే అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ "వ్యవసాయ రంగం రైతు బాగోగులతో నేరుగా సంబంధమున్న అత్యంత కీలక రంగం ఏటీయంఏ కమిటీ ద్వారా రైతులకు నూతన సాంకేతికత, శిక్షణలు, ఫార్మింగ్ మోడళ్లపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పై ఉందిని, కమిటీ సభ్యులందరితో కలిసి రైతులకు అండగా నిలవాలని ప్రతి రైతు బాగుపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు వ్యవసాయ పరపతి సంఘాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని సూచించారు. పరిగి పట్టణంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఏటీయంఏ) కమిటీ నూతన భవన నిర్మాణానికి రూ.25 లక్షల వ్యయంతో త్వరలో శంకుస్థాపన చేయనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ భవనంతో రైతులకు వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణల వంటి సేవలు మరింత సమర్థవంతంగా అందించడమే లక్ష్యం అని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని రైతులకు 24వేల కోట్లతో భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ సర్కార్కు దక్కిందని తెలిపారు. అంతేకాకుండా కేవలం 9 రోజుల వ్యవధిలోనే 9000 కోట్ల రైతు భరోసానిచ్చి రైతాంగానికి తమ ప్రభుత్వం రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలుచేసి ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

**ఆయిల్ పామ్ తోటలతో ప్రయోజనాలు :** ఆయిల్ పాం మొక్కలు నాటిన తర్వాత నాలుగో ఏడాది నుంచి కాపు మొదలై 30ఏళ్ల పాటు ఆదాయం పొందవచ్చని.ఈ మొక్కల పెరిగే వరకు మొదటి మూడేళ్లు అంతర పంటలు సాగు చేసుకోవచ్చు. ఈ తోటకు తెగుళ్లు, చీడపీడల బెడద తక్కువ. తుఫాన్, వడగండ్ల వాన, ప్రకృతి వైపరీత్యాలను సైతం ఈ మొక్కలు సమర్థంగా తట్టుకుంటాయి.అలాగే అడవి పందులు, కోతుల, దొంగల, బెడద ఉండదు అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, పూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనెం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, గోపాల్, తౌరియా నాయక్, మహిపాల్, పెంటన్న, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల భవనం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- మాత శిశు సంక్షేమ ఆస్పత్రిలో వైద్య సేవలు మరింత మెరుగుపరచాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్తు







**తాండూర్ జులై 30 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా కోడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణం పనులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్తు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి పరిశీలించారు. బుధవారం రోజు తాండూర్ నూతనంగా నిర్మిస్తున్న కోడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించిన మ్యాఫ్ ను పరిశీలించిన అనంతరం భవనం లోని అన్ని గదులకు కూడ వరుస నెంబర్లు వేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అంతే గాకుండ మెడికల్ శాల కళాశాల భవనంలోని ప్రాంగణంలో సిసి రోడ్డు, కౌంపౌండ్ వాల్, సిసి టివిలు ఏర్పాటు చేయడంతో పాటు, సెక్యూరిటీ రూమ్, మంచినీటి సాదుపాయం, లైట్స్, ఇతర మౌలిక సౌకర్యాలను కూడ వారము రోజుల్లో పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు కేటాయించే గదులు, వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగుల వివరాలను నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటలో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే రోగులకు కావలసిన పరీక్షలు ఐసియు, దయాగ్నోస్టిక్ సెంటర్,బ్లడ్ బ్యాంక్, ఎమర్జెన్సీ వార్డ్, జనరల్ వార్డ్, ఐసిటిసి ల్యాబ్, గర్భిణీలకు చికిత్స అందించే సెంటర్ ను, గొంతు, చెవి, ముక్కు సంబంధించి ఓపిలను, ఆఫ్తామాలాజీ. ఆర్థోపెడిక్, బ్లడ్ బ్యాంక్, డెంటల్, ఐసి.యు, ఆసుపత్రి లో అన్ని విభాగాల పనితీరుపై ఆరా తీశారు. ఆయా విభాగాలలో పని చేస్తున్న సిబ్బంది ఎంత కాలం నుండి పని చేస్తున్నారు అనే దానిపై వాకబ్ చేసిన ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఇంకా ఏవైనా పరికరాలు అవసమున్నాయా అనే దానిపై అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ విధులు నిర్వహించే ప్రతి వైద్యుడు కూడా

**సమయ పాలన పాటించాలని ఆదేశించారు :** అత్యవసర విభాగం సిబ్బంది ఎల్లవేళలా అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఓపి ని తనిఖీ చేసిన అనంతరం రోగులకు సరఫరా చేసే మందుల నిలువచేసే గదులను పరిశీలించి అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మాత, శిశు ఆరోగ్య కేంద్రం ను పరిశీలించిన ఆమె వివిధ విభాగాలకు సంబందించిన గదులను పరిశీలించారు. రోజుకు ఎంత మంది గర్భిణీ స్త్రీ లు వస్తున్నారు, రికార్డ్స్ రాస్తున్నారా, సరిపోను మందులు అందుబాటులో ఉన్నాయా అనే దానిపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలని, అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,కోడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిజి హెచ్ మాలతీ, సూపరింటెండెంట్ సునీత, తాండూర్ తహశీల్దార్ తార సింగ్, ఆర్ఎంఓ ఆనంద్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహ రెడ్డి,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, కాంట్రాక్టర్ చంద్ర శేఖర్,ఇఇ ఉమేష్,సంబంధిత శాఖ అధికారులు,స్థానిక వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కదంబ మొక్కలలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉన్నాయి



**కూకట్ పల్లి, జులై 30 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్, కూకట్ పల్లి పరిధిలో గల రాందేవ్ రావ్ హాస్పిటల్ ప్రాంగణంలో సనత్ నగర్ లయన్స్ క్లబ్ సభ్యులు, హాస్పిటల్ యాజమాన్యం కలిసి 50 కదంబ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్ అన్నెం

**రాందేవ్ రావ్ హాస్పిటల్‌లో మొక్కలను నాటిన లయన్ అన్నెం కోటిరెడ్డి**

కోటిరెడ్డి మాట్లాడుతూ కదంబ మొక్కలు అనేవి అన్ని మొక్కలు కంటే ఎక్కవ ఆక్సిజన్ ఇస్తుంది అని చల్లని నీడని ప్రసాదిస్తుంది అని, ఎన్నో ఔషధ గుణాలు ఉన్న మొక్కలు అని లయన్ అన్నెం కోటిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నాగమల్లేశ్వరావు, లయన్ జీవీ రమణారెడ్డి, లయన్ ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, లయన్ శ్రీనివాస్ రెడ్డి, హాస్పిటల్ చేర్మెన్ కమలకర్ రావు, హాస్పిటల్ సీఈఓ యోబు, లయన్ సుజాత, లయన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేనెల 13 నుండి బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలు

- ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి
- డాక్టర్ బిఆర్ఏఓయు కోఆర్డినేటర్ నాగేశ్వర చారి




**తాండూర్ జులై 30 ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా దూర విద్యాభ్యాసం చేసేందుకు అర్హత కల్గిన విద్యార్థుల నుండి డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరెందుకు అవకాశం కల్పించినట్లు తాండూర్ బ్రాంచ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ నాగేశ్వర చారి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వచ్చే నెల ఆగస్టు 13 నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తాండూరు బ్రాంచ్ లో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరెందుకు ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలని ఒక్క ప్రకటనలో వెల్లడించారు. 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరెందుకు అరత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన చెప్పారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరెందుకు ఈ క్రింది తెలుపబడిన అరతలు ఉండాలని చెప్పారు రెగ్యులర్ ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఒకేషనల్, పాలిటెక్నీకల్,ఐటిఐ, విద్యను పూర్తిచేసిన విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరెందుకు అవకాశం ఉందని చెప్పారు. మరిన్ని వివరాల కోసం పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాల యందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విభాగంలో సంప్రదించాలని ఆయన కోరారు.

# నూతన గాయత్రి డ్రై క్లీనింగ్ వాషింగ్ సెంటర్ ప్రారంభం



**పూడూర్ మండలం(ప్రజాజ్యోతి) :** పూడూరు మండల కేంద్రంలోని గుంగుపల్లి గేటు సమీపంలో నూతన గాయత్రి డ్రై క్లీనింగ్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ప్రస్తుత ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగులకు మండి చేసి చూపించి అనేక మంది నిరుద్యోగులు చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కానీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు గాని ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. గాయత్రి డ్రై క్లీనింగ్ ఏర్పాటు చేసినటువంటి బొంగుపల్లి గ్రామానికి చెందిన చాకలి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగులు గవర్నమెంట్ పై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూడూర్ మండల అధ్యక్షులు తోంపల్లి రాఘవేందర్ మరియు నందం నరేష్ ప్రధాన కార్యదర్శి కృష్ణ చారి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# విద్యార్థులకు టై, బ్యాడ్జ్, బెల్ట్ అందించిన సీనియర్ నాయకులు కే,వేణుగోపాల్ రెడ్డి






**ధారూర్ జులై 30 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని తరిగోపుల జిల్లా పరిషత్ పాంశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ కోరిక మేరకు బుధవారం నాడు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, టై, బ్యాడ్జ్, బెల్ట్ పార్టీ నాయకులతో కలిసి 120 మంది విద్యార్థులకు అందించరు. ఈ సందర్భంగా కే, వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.....ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు సరైన విద్యతోపాటు పుస్తకాలు నోట్ బుక్స్ రెండు జతలు నాన్యమైన విద్య అందించడం జరుగుతుందని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఎదగాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కే,వేణుగోపాల్ రెడ్డిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,మాజీ సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చిట్టి శ్రీనివాస్,బీసీ సెల్ మండల అధ్యక్షులు యాదయ్య,మాజీ వార్డు సభ్యులు శేఖర్ రెడ్డి, శ్యామలయ్య,దస్తయ్య గౌడ్, మాజీ పాఠశాల చైర్మన్ వెంకట్రావు,పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బ్యాగరి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఆరిఫ్,నాయకులు కోవూరి రామచంద్రయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొవ్వూరు బందెయ్య,పార్టీ నాయకులు తలారి యాదయ్య,శివాజీ రావు,మౌనయ్యా చారి, బెన్నూరి రాములు,సాయిలు, బేగరీ రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యలపై పాదయాత్ర చేసిన బీజేపీ నాయకులు రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ జూలై 30(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో ఆర్‌కె లేఔట్‌లో డ్రైనేజ్ సమస్యలపై వాటర్ వర్క్స్ అధికారులతో మరియు ఆర్ కె లేఔట్ ప్రెసిడెంట్ హరికృష్ణ తో కలిసి పాదయాత్ర చేసిన బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ కాలనీ వాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి చేయూత

కొడిమ్యాల,జూలై 30,(ప్రజాజ్యోతి):

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సామాజిక కార్యకర్త బింగి మనోజ్ కుమార్ చేయూతనిచ్చాడు.మండల కేంద్రానికి చెందిన కొత్తూరి గంగ బాబు దంపతుల కుమార్తె అఖిల వివాహం ఇటీవల నిశ్చయమైంది.నిరుపేదలైన



గంగ బాబు దంపతుల ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మనోజ్ ట్రస్ట్ ఆవర్ జగన్మాత శంకర్ మల్లన్న హ్యూమన్ నెట్వర్క్ తరుపున రూ.5016 వేల రూపాయల నగదు,బట్టలు అందించడం జరిగింది.

# మహిళా డిగ్రీ కళాశాలలో విజ్ఞానాభివృద్ధి కార్యక్రమం

జగిత్యాల టౌన్, జూలై 30,(ప్రజాజ్యోతి)

జగిత్యాల ప్రభుత్వం మహిళ డిగ్రీ కళాశాల అటానమస్, జగిత్యాల నందు బుధవారం రోజు టాస్క్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో




నిర్వహిస్తున్న తెలంగాణ నైపుణ్య, విజ్ఞానాభివృద్ధి సంస్థ (టాస్క్) పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే.రామకృష్ణ అధ్యక్షత వహించారు. విద్యతోపాటు నైపుణ్యాల అభివృద్ధి సాధించిన వారికే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి కాబట్టి విద్యార్థులు తప్పకుండా వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇతరుల కంటే ముందంజలో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా టాస్క్ లో రిజిస్టర్ చేసుకొని తమ్మును తాము నవీకరించుకోవాలని తెలిపారు.
టాస్క్ రీజినల్ మేనేజర్ గంగా ప్రసాద్ టాస్క్ యొక్క పనితీరు, టాస్క్ అందించు ప్రోగ్రాముల వివరాలు తెలిపారు. ఒకే వేదిక పై పలు కంపెనీల ఖాళీలు ,వాటి కి కావలిసిన అర్హత, అప్లికేషన్ కూడా టాస్క్ ద్వారా సులభతరం అని వివరించారు. టాస్క్ ట్రైనింగ్, ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ ద్వారా విద్యార్థుల ప్రొఫైల్ కు బలం కలుగుతుంది అని త్సకేక్ కోఆర్డినేటర్ జి.నీరజ తెలిపారు.
త్సకేక్ మెంటార్ జి.తిరుపతి, డా.ప్రమోద్ కుమార్, జి.చంద్రయ్య ,రహీమ్,వరప్రసాద్, వాసవి, రామచంద్రం, శ్రీలత,సంగీత రాణి,సుజాత,మల్లికార్జునజమున, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ స్కాలర్షిప్ నిధుల విడుదల కోసం సాంఘిక సంక్షేమ శాఖ అధికారికి ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల వినతి పత్రం సమర్పణ

జగిత్యాల టౌన్ జులై 30 ప్రజా జ్యోతి

జగిత్యాల జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం తరపున ఎస్సీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల కోసం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాజమాన్య సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ2024 – 25



విద్యా సంవత్సరం నుంచి ఎస్సీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ మొత్తాలను ప్రభుత్వం నేరుగా విద్యార్థుల ఖాతాలోకే జమ చేస్తుండని, ఈ మొత్తాలలో 60% నిధులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 40 శాతం నిధులను మంజూరు చేస్తే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు పూర్తి అయిపోతాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి పై చదువులకు వెళ్లలేక పోతున్నారని కావున ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి నిధులు విడుదల చేయించాలని సంక్షేమ శాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు జగిత్యాల నుండి శ్రీపాద నరేష్, ముసిపట్ల రాజేందర్, కొక్కుల రాజేందర్,కోరుట్ల నుండి పోతని ప్రవీణ్ కుమార్, మెట్పల్లి నుండి ప్రకాష్, ధర్మపురి నుండి మూర్తి లు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వద్దు... కేసీఆర్ రావాలి

జగిత్యాల,జూలై 30, (ప్రజాజ్యోతి)

రాయికల్ మండలం లోని అల్లిపూర్ గ్రామానికి చెందిన పంతెంగి లక్ష్మీ కి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క సహకారం తో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్ ను అందజేసిన జిల్లా తొలి జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్,అనంతరం అక్కడున్న అవ్వ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎవరు సంతోషంగా లేరు అని మళ్ళీ కేసీఆర్ రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఇంకోసారి కాంగ్రెస్ కి ఓటు వెయ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్ల మల్లేష్ మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు నాయకులు హన్మండ్ల మహేష్ మోర వెంకటేశ్వర్లు సాగర్ రావు సత్యం రావు రాజి రెడ్డి సాయి రెడ్డి బక్కన్న నర్సయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రంలో అన్న వితరణ

సుల్తానాబాద్ జులై 30 (ప్రజా జ్యోతి)

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్, లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు గారి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక వికాలాంగుల పునరావాస కేంద్రంలోని చిన్నారులకు క్లబ్ ప్రతినిధులచే అన్న వితరణ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ద్వారా బాబురావు గారు నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాలకు తన సొంత డబ్బును పలుమార్లు విరాళంగా అందజేసి, అనేక సేవా కార్యక్రమాలతో సమాజ అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. రాబోయే కాలంలో లయనిజంలో వారు ఉన్నత పదవులు చేపట్టి, పేద ప్రజలకు మరిన్ని సేవలను అందించే శక్తిని భగవంతుడు వారికి ప్రసాదించి, నిండు నూరేళ్ళు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తూ.. జన్మదిన శు



భాకాంక్షలు తెలుపడం జరిగింది.
ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుపతి రావు, లయన్స్ 320జి జి.ఈ.టి కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, పూసాల సాంబమూర్తి, దీకొండ భూమేష్, తమ్మనవేని సతీష్, ఏనుగు నరేందర్ రెడ్డి మరియు పునరావాస కేంద్రం బాధ్యులు శ్రీనివాస్, కళ్యాణి లతోపాటు చిన్నారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు

## ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ

జమ్మికుంట,జూలై30( ప్రజాజ్యోతి ):

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలో రాష్ట్ర



దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ళ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పంతాటి రవిందర్, సంతోష్, భానుచందర్, యోహాన్, రాజేంద్రప్రసాద్, సమ్మయ్య, విజయ్ కుమార్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం నయా పైసా ఇవ్వలేదు.....

## - భూ భాదిత రైతు ఆవేదన...

రామడుగు,జూలై 30,(ప్రజా జ్యోతి)

వంతెన నిర్మాణంలో భూ నష్టపరిహారం నయా పైసా ఇవ్వలేదని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.వివరాల్లోకి వెళితే...
రామడుగు మండల కేంద్రంలో మోతె వాగు పై నిర్మించిన నూతన వంతెన నిర్మాణంలో భాగంగా స్థానిక రైతు మొగిలి కనకయ్య 30 గుంటల భూమిని నష్టపోయాడు.ఈ సందర్భంగా వంతెన రోడ్డు మరవడులు భాగంగా బుధవారం అధికారులు పనులు చేపట్టగా బాధిత రైతు అడ్డుకున్నాడు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నష్టపోయిన భూమికి నేటికీ నయా పైసా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.వంతెన నిర్మాణానికి అందరూ రైతులు సహకరించాలని చెప్పుకుంటున్న నాయకులు నష్టపరిహారం ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని



ఆగ్రహం వ్యక్తం చేశాడు.ఇప్పటికైనా నాయకులు స్పందించి భూ నష్టపరిహారం ఇప్పటంకుంటే ఆత్మహత్య శరణ్యం అని కన్నీటి పర్యంతం అయ్యాడు.మరి దీనిపై అధికారులు,నాయకులు ఏ విధంగా స్పందిస్తారు వేచి చూడాల్సిందే మరి....!

# మోడీ కానుకగా విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

## త్వరలోనే ఎల్కేజీ నుండి 5వ తరగతి విద్యార్థులకు మోడీ కిట్లు అందజేయనున్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

తంగళ్ళపల్లి జూలై 30 (ప్రజా జ్యోతి)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన జన్మదిన పురస్కరించుకొని ప్రధాని మోడీ ఆకాంక్షించారు. మొత్తం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 86 సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సైకిల్ లప్పై విద్యార్థులు రోడ్లపై వెళ్తుండగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమం బండి సంజయ్ పార్లమెంటు సభ్యుడిగా ఉన్న అన్ని రోజులు ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ఈ పంపిణీ కార్యక్రమం చేస్తానని అన్నారన్నారు,



కానుకగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సైకిల్ లు పంపిణీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవారం తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మోడీ కానుక పేరుతో సైకిళ్లను బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ సిఎస్ఆర్ నిధులతో బద్దెనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే త్వరలోనే ఎల్కేజీ నుండి 5వ తరగతి విద్యార్థులకు మోడీ కిట్టు ద్వారా వారికి ఒక బ్యాగు విద్యార్థులకు సంబంధించిన బుక్స్ వాటర్ బాటిల్ అందజేయడం త్వరలోనే ప్రారంభం కానుంది అన్నారు, పాఠశాలకు కొందరు దూర ప్రాంతం నుండి రావడానికి అవస్థలు పడుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు వినకపోవడం వలన తగు ఇబ్బందులు పడుతుండే వారన్నారు, పదవ తరగతి అనేది విద్యార్థుల జీవితానికి ఒక మెట్టు అన్నారు, సైకిల్ లను పంపిణీ చేసిన బండి సంజయ్ కుమార్ కు, బిజెపి నాయకులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షుడు వేన్నమనేని శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి ఇటుకల రాజు, విసయ్ యాదవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, శ్రీనివాస్, ముత్యం, రవి, నాగుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు,తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా రక్త దానం మహా గొప్ప

## రక్తదానంతో ఇతరుల ప్రాణాలను కాపాడొచ్చు. సీనియర్ వైద్యులు మోహన్ రెడ్డి అన్నారు

జగిత్యాల అర్బన్, జూలై 30,(ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదాన శిబిరంలో



బుధవారం రోజు 30 మంది రక్తదానం చేయగా వారికి సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ దానాల్లో రక్తదానం మహా గొప్పదని రక్త దానం చేయడం వల్ల శరీరానికి ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు రక్తదానం తో ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చు అని అత్యవసర సమయాల్లో రక్తదానం చేయాలని అన్నారు. రక్తదాన శిబిరంలో వచ్చిన బ్లడ్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన వారికి అందించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# నూతన జర్నలిస్టు కార్యవర్గాన్ని సత్కరించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్

జగిత్యాల టౌను,జూలై 30, (ప్రజాజ్యోతి)

జిల్లా కేంద్రంలో ఐయంఏ భవన్ లో ఇండియన్ మెడికల్



అసోసియేషన్ అధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా ఐజేయూ జర్నలిస్టుల నూతన కార్యవర్గాన్ని సత్కరించిన ఐయంఏ డాక్టర్స్ కార్యవర్గ సభ్యులు.

# అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయి కి ఎంపికైన నిజామాబాదు విద్యార్థులు.

కొనరావుపేట:జూలై. 30(ప్రజా జ్యోతి)

అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి ఎంపిక కోసం మంగళవారం జిల్లా స్థాయి కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ లో నిజామాబాదు ఉన్నత పాఠశాల కి చెందిన విద్యార్థులు



నందు (%బ%-16 షాట్ పుట్), జైశ్వాల్, కళ్యాణి (%బ%-14 ట్రైతలోన్ ) ఎంపికైనట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ బొజ్జ చంద్రశేఖర్ తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షౌబుద్దీన్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు యువత అభినందించారు. వీరు ఆగస్టు 3%ఒ%4 తేదీలలో హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్ తెలిపారు.

# ఎంపీ నిధులతో బోరు పాయింట్ ప్రారంభం

ఎల్లారెడ్డిపేట,జూలై 30 (ప్రజా జ్యోతి)

కేంద్ర మంత్రివర్యులు కరీంనగర్ ఎంపీ గౌరవ శ్రీ బండి సంజయ్ కుమార్ గారి నిధులతో ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని 4 వార్డు ఇందిరమ్మ కాలనీ వద్ద బోర్ పాయింట్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. గ్రామస్తులు అడగగానే నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గౌరవ ఎంపీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి మహిళా మోర్చ అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ



జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి మరియు మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్, నంది నరేష్ .ఉపాధ్యక్షుడు దాగల లక్ష్మణ్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పిట్ల శ్రీశైలం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాలోత్ కిరణ్ నాయక్ బూత్ అధ్యక్షులు పొన్నాల వెంకటేష్ పందిర్ల మధు గౌడ్ ఆకుల సాగర్ జనకంటి తేజ శ్రీ మరియు వంగల సాయికుమార్ వంగల దేవయ్య జూలకంటి శేఖర్ గొర్రె మల్లేష్ యాదవ్ గ్రామస్తులు వంగల నరసింహారెడ్డి బైరి గోపాల్ రెడ్డి గుర్రాల సత్తిరెడ్డి పందిర్ల శ్రీనివాస్ గౌడ్ లేగల సుధాకర్ రాయపాటి సుబ్బారావు మర్రి లింగారెడ్డి మహిళలు కర్యకర్తలు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే- ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి**
- **రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం పర్యాటక శాఖకు బదిలీ చేయాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూ సేకరణ అంశాలపై బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు,అవసరమైన భూ సేకరణ తదితర అంశాలను అధికారులు వివరించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్,



అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం,ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు.రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు.రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ ,విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు.రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు.హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ప్రత్యామ్నా యంగా వైద్య కళాశాల సమీపంలో ప్లాట్ లను ఇస్తున్నామని, అక్కడే హై వే కూడా వస్తుందని, మంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పట్టాల పంపిణీ తరువాత వెంటనే పర్యాటక శాఖకు స్థలం బదలాయించాలని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జాతీయ రహదారుల ఎంట్రీ,ఎగ్జిట్,సర్వీస్ రోడ్ల నిర్మాణం జరగాలని అన్నారు.ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు,ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు,నేషనల్ హైవే మేనేజర్ దివ్య,ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నెల నెలా వెన్నెల 8వ వార్షికోత్సవ సంబరాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నెల నెలా వెన్నెల 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆగస్టు 7, 8, 9, 10 తేదీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిజేయుటకు సంతోషిస్తున్నాము.ఖమ్మం జిల్లా కళారంగ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ స్థాయిలో ఒక మూడు భిన్నమార్గాలలో ప్రయాణం చేసే కళా సంస్థలు ఒకేచోట ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా ఖమ్మం కళాభిమానులను గత 8 సంవత్సరాలుగా పండు వెన్నెల్లో పరవశింపజేస్తున్న అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ (ఆర్క్స్) ఖమ్మం కళా పరిషత్, ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీలు అవిశ్రాంత శ్రామికులు అనడంలో అతిశయోక్తి లేదు.నెల నెలా వెన్నెల 2007లో రంగస్థల వేదిక ఒకటి ఏర్పాటు చేయాలని అనేక మంది కళాపోషకులు,కళాకారులు,కళాభిమానులు, మేధావులు మేధో మధనం చేసి దానికి మన ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రం కేంద్రంగా నడపాలని నాటి ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అప్పటి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎ.ఎస్.కుమార్,కె.దేవేంద్రలు భుజానికేసుకుని జిల్లా కమిటీ సభ్యుల సహకారంతో భక్తరామదాసు కళాక్షేత్రంలో కనీస సౌకర్యాలు కూడా లేని అత్యంత దయనీయమైన పరిస్థితులలో తమశక్తికి మించి ఆర్థిక భారంతో కొన్ని నెలల పాటు ప్రయాణించి ఆగిపోవాల్సి వచ్చింది.ఖమ్మం కళా రంగంలో లెజెండ్స్ రంగస్థలం, సినిమా ఇలా రెండింటినీ సమన్వయం చేసి ఖమ్మం కళా రంగంలో పెద్దదిక్కుగా అండగా నిలుస్తూ కళాకారులను ఆదుకుంటూ దారి చూపుతున్న ఖమ్మం కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు వి.వి.అప్పారావు,డాక్టర్ నాగబత్తిని రవిల ఆధ్వర్యంలో ఆగిపోయిన వెన్నెలను మళ్ళీ వెలిగించారు.అధిక మొత్తంలో ఆర్థికభారం మోస్తూ నడిపించారు. ప్రేక్షకాదరణ లేక కార్యకర్తల బలం లేక వారు కూడా ఆగిపోయిన పరిస్థితి.ఇట్టి నేపథ్యంలో మెప్పుకోసంకాదు,మార్పు కోసం, రేపటి మంచి కోసం అనే నినాదాలతో అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళాసాంస్కృతిక సంస్థ (ఆర్క్స్)ను 2015లో ఏర్పాటుచేసి అధ్యక్ష కార్యదర్శులుగా పన్నాల మధుసూధన్రెడ్డి, అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్లు నెల నెలా వెన్నెలలో ప్రజానాట్యమండలి,ఖమ్మం కళాపరిషత్లను సమన్వయం చేసి సహకారంతో త్రివేణీ సంఘమంలాగా ఆర్థిక లోటు లేకుండా ఖమ్మం కళాపరిషత్ చూస్తుండగా, కార్యక్రమ నిర్వహణలో మెరికల్లాంటి కార్యకర్తల బలం కలిగిన ప్రజానాట్యమండలి సహకారంతో నడుస్తుండగా మధు సూదన్రెడ్డి మరణానంతరం ఆ స్థానంలో మోటమర్రి జగన్మోహన్రావుని అధ్యక్షులుగా తీసుకోవడం జరిగింది. ఒక కరోనా సమయంలో మినహాయిస్తే ఏ నెలకూడా ఆగకుండా 119 నాటిక ప్రదర్శనలు 96 నెలలపాటు నిర్వహించిన సంగతి మీ అందరికీ విధితమే.వీటితో పాటు ఒక ఐదు నెలలుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం దాశరథి థియేటర్ హైదరాబాద్ సహకారంతో లఘు చిత్రాల ప్రదర్శన కూడా అదనంగా నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న అన్ని రకాల కళారూపాలను ప్రతి నెల ఏదో ఒక ప్రక్రియకు అంటే కూచిపూడి,జానపదం,భరతనాట్యం అంతరించిపోతున్న ఒగ్గుకథ, ఆది జాంబవుని కథ,జాంబవ పురాణం కళారీతుల్ని ఖమ్మం ప్రేక్షకులకు అందిస్తూ అన్ని రకాల గాయనీ గాయకులను ప్రోత్సహిస్తూ సభూతో నభవిష్యత్ అన్నచందంగా దూసుకుపోతున్నది నెల నెలా వెన్నెల. ఇందుకు భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మా వెన్నంటే ఉండి ఆర్థిక, హార్దిక సహకారం అందిస్తున్నారు.పరుచూరి



పరిషత్తు విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో వార్షికోత్సవం సందర్భంగా పరిషత్తు నిర్వహించాలని తలపించి గత సంవత్సరం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నాము.సభూతో నభవిష్యత్ అన్నచందంగా దూసుకుపోతున్నది నెల నెలా వెన్నెల. ఇందుకు భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మా వెన్నంటే ఉండి ఆర్థిక, హార్దిక సహకారం అందిస్తున్నారు.పరుచూరి పరిషత్తు విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో వార్షికోత్సవం సందర్భంగా పరిషత్తు నిర్వహించాలని తలపించి గత సంవత్సరం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నాము. గత సంవత్సరం మూడు రోజుల పాటు నిర్వహించాము. ఈ సంవత్సరం ఆగష్టు 7, 8, 9, 10 తేదీలలో నిర్వహించబోతున్నాము. ఈ పరిషత్ నిర్వహణ చాలా ఖర్చు,శ్రమతో కూడుకున్నది. దీనికి ప్రత్యేకంగా మరికొంతమంది పెద్దలను కలుపుకొని పరిషత్ నెల నెలా వెన్నెల చీఫ్ ప్యాట్రన్స్ డా.నాగబత్తిని రవి, మొగిలి శ్రీనివాసరెడ్డి, కురువెళ్ళ ప్రవీణ్,డా.వేల్పుల విజేత, తుళ్ళూరి కోటేశ్వరరావు, బైరు హరినాథబాబులు ఈ నాటిక పోటీలను విజయవంతానికై గొప్ప సహకారం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి విశాల హృదయంతో ప్రతి నెలా నెల నెలా వెన్నెల ప్రేక్షకులకు తేనీటి విందుని మరియు ఈ పరిషత్ సందర్భంగా కళాకారులు, కార్యకర్తలకు భోజనం, వసతి సౌకర్యాలను కల్పిస్తూ తమ కళా హృదయాన్ని చాటుకున్నారు.నిర్వాహక టీం అద్భుతమైన ఇతివృత్తాలతోకూడిన నాటికలను ఎంపిక చేస్తూ ఖమ్మం (ప్రేక్షకులకు కనువిందు చేస్తూ ఆలోచింపజేస్తూ ముందుకు సాగుతన్నది. ఖమ్మం రాజకీయ, వ్యాపార, సినీ, వివిధ రంగాలకు చ:టెందిన ఎందరో మహానుభావులు తమ సహాయ సహకారాలు ఆర్థికంగా, హార్థికంగా అందిస్తూ పెద్ద మనస్సు చేసుకొని మన ఖమ్మం గుమ్మాన్ని కళల గుమ్మంగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్న అందరికీ ఇంతటి విజయానికి వెలకట్టలేని ప్రోత్సాహం అందిస్తున్న ప్రేక్షకులకు హృదయపూర్వక వెన్నెలాభివందనాలు తెల్పుకుంటున్నాము.ఈ ప్రెస్మీట్లో నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్,మోటమర్రి జగన్మోహన్రావు,కొత్తూరు దేవేంద్ర, చీఫ్ ప్యాట్రన్స్ డా. నాగబత్తిని రవి, కురువెళ్ళ ప్రవీణ్, డా. వేల్పుల విజేత,వేముల సదానంద్, నందిగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వార్షికోత్సవ సంచికను నిర్వాహకులు విడుదలచేశారు.

## చిన్నారులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన యువభారతశక్తి ఫౌండర్...క్రాంతి.

సత్తుపల్లి జూలై30(ప్రజా జ్యోతి).

చదువు జీవితాల్లో వెలుగు నింపుతుందని ఆశయంతోటి,యువభారత శక్తి ఫౌండేషన్ అధినేత క్రాంతి,మండల పరిధిలోని చంద్రాయపాలెం,తోగూడెం, చిన్న పాకల గూడెం గ్రామాల్లోని చిన్నారులకు ఉచితంగా బ్యాగులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు సరైన బ్యాగులు లేకపోవడం వలన,వర్షాకాలంలో పుస్తకాలు తడిసి,నిరుపేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడటం అనే విషయాన్ని గమనించారు. దాతల




సహాయ, సహకారాలతో ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు ఈ బ్యాగులను పంపిణీ చేశారు. చదువుతోనే విద్యార్థులు జీవితాల్లో స్థిరపడవచ్చు అని, చదివే అన్ని విధాల ఆధారమని, అలాంటివారికి అండగా యువ భారత శక్తి ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేలకు పైగా బ్యాగులు పంపిణీ చేసినారని,ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,చిన్నారులు, యువ భారత శక్తి సభ్యులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి పలువురు మంత్రులను కలిసిన ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి జూలై31(ప్రజా జ్యోతి).

సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో పలువురు మంత్రులను కలిశారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి,బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనారిటీ వెల్ఫేర్ డిసిబల్ పర్సన్, సీనియర్ సిటిజెన్,ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రివర్యులు ఆదులూరి లక్ష్మణ్ కుమార్, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలవర్తి అనిల్ కుమార్,



అదేవిధంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండలం,కల్లూరు మండలాల్లో నూతనంగా బీసీ మహిళల హాస్టల్ ఏర్పాటు చేయాలని, కల్లూరులో బిసి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, పెనుబల్లి, కల్లూరు బస్టాండ్ లో టాయిలెట్స్, ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ పై మంత్రులతో చర్చించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యక్రమాలు,అభివృద్ధికి నిధులు సహకరించి, నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి సహాయ సహకారాల అందించాలని వారికి విన్నవించారు. వీటన్నిటికీ మంత్రులు సానుకూలంగా స్పందించి, అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు.

## ఆగస్టు 2న జాబ్ మేళా నిర్వహణ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక హెచ్ సి ఎల్ టెక్ ఆధ్వర్యంలో 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్వేర్ రంగంలో ఐటీ, డిపిఓ ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం కోసం ఆగస్టు 2న స్థానిక నయా బజార్ జూనియర్ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి కె. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిసి,ఎంఇసి,బైపిసి,సిఇసి,హెచ్ఇసి,ఒకేషనల్ గ్రూప్ విద్యార్థులు, 75 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని, ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 2న నయాబజార్ జూనియర్ కళాశాలలో ఉ. 9.00 గంటలకు ఎస్ఎస్సి పాస్ మెమో,ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్,ఆన్లైన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ నకలు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,ఆండ్రాయిడ్ మొబైల్ లతో హాజరుకావాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అన్నారు.ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,పూర్తి వివరాల కోసం హెచ్ సి ఎల్ ప్రతినిధి ఫోన్ నెంబర్లు 8341405102,7981834205 లను సంప్రదించాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 30, ప్రజా జ్యోతి

పాల్వంచ మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో గల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించి ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్లాంట్ లో గ్రిడ్ నుండి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యం, రోజువారి మండల డిమాండ్, గ్రామాల వారిగా నీటి సరఫరా స్థితిగతులను తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్లో వివిధ దశల్లో అమలవుతున్న నీటి శుద్ధి ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ప్రతి దశలో చేపడుతున్న పరీక్షలు, శుద్ధీకరణ పద్ధతులు , ల్యాబ్ పరీక్షల ప్రమాణాలను గురించి అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నిర్వహణలో ఉన్న సాంకేతిక పరికరాలు, ఫిల్టర్ల పనీతీరు , కెమికల్ డోసింగ్ గురించి పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి కాలుష్యం పెరుగుతుందని దానికి అనుగుణంగా, నీటి శుద్ధి పరీక్షలు నిర్వహించి పరిశుభ్రమైన నీరు సరఫరా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వాటర్ ఫిల్టర్ బెడ్ భవనం పైన సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ప్లాంట్ ఆవరణంలో ఖాళీ ప్రదేశం అధికంగా ఉన్నందున ఆదాయాన్ని చేకూర్చే మొక్కలను నాటాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ నలిని, పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, మిషన్ భగీరథ గ్రిడ్ డిఈ సాయి, ఏఈ వెంకటేష్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 30, ప్రజా జ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని జగన్నాధపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్తో పాటు ఇతర సిబ్బంది హాజరును పరిశీలించి, విధి నిర్వహణ పట్ల అలసత్వం



ప్రదర్శించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పర్యవేక్షిస్తూ , వారికి అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. రోగులతో ప్రత్యక్షంగా మట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పట్ల అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా స్టాక్ పూర్తయ్యేలోపే ముందుగానే ఇండెంట్ చేసి తెప్పించుకోవాలని సూచించారు. ఎక్స్పైర్ అయ్యే ఔషధాలపై అప్రమత్తంగా ఉండాలని, అవి ఆసుపత్రిలో నిల్వ ఉంచరాదన్నారు, ప్రత్యేకంగా వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్ల చికిత్సకు అవసరమైన మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీల వివరాలు నిబంధనల ప్రకారం ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.అంతేకాకుండా, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డాక్టర్ రాజు, సిబ్బంది , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-బిఆర్ఎస్ మాదిరిగానే వ్యవహరిస్తున్న కాంగ్రెస్**
**-బీసీలకు పెద్దపీట వేయనున్న బిజెపి**
**-ఆపరేషన్ సింధూర్ ఒక చారిత్రకం**
**-సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించాలి**

ఇల్లందు, జులై 30, ప్రజాజ్యోతి:

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్ రావు ఆరోపించారు. బుధవారం బిజెపి నాయకుడు సేనాపతి మురళీకృష్ణ స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ వ్యవహరిస్తుందని విమర్శించారు. బీసీలకు బిజెపి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడులను ఆపరేషన్ సింధూర్ పేరుతో వారి స్థావరాలను కూల్చివేయడం ఒక చారిత్రకమని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంతో పాటు ఇల్లందు ఎమ్మెల్యే, ఇల్లందు మున్సిపాలిటీలో బిజెపికి ఒక అవకాశం ఇస్తే, మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. సుదీర్ఘ చరిత్ర ఉన్న ఇల్లందులో పరిశ్రమలు లేక నిరుద్యోగులకు ఉపాధి దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాష్ట్ర మంత్రి తుమ్మల మొండి చేయి వల్లనే సీతారామ ప్రాజెక్టును దారి మళ్ళించడం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ 42 శాతం రిజర్వేషన్ చేస్తామనడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వల్ల బీసీలకు




అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి అంగీకరించడం లేదనేది పూర్తిగా అవాస్తవమన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి, ఆ అంశం కోర్టు పరిధిలో ఉందని 28 శాతం ఇస్తానని మాట మార్చడం జరిగిందని విమర్శించారు. మతపరమైన రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చే అవసరం లేదని పేర్కొన్నారు. దేశం కోసం బిజెపి ఉంటే, కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు దేశానికి వ్యతిరేకంగా మాట్లాడడం సరికాదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ క్యాడర్ బిజెపి వైపు చూస్తున్నారని, త్వరలోనే భారి స్థాయిలో చేరికలు ఉంటాయని తెలిపారు. తాను రాష్ట్ర అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలలో బిజెపి బలోపేతం కోసం దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో పాటు మహబూబాబాద్ జిల్లాలకు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగు, త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం కావాలని, కాంట్రాక్టర్లకు కాదనేది బిజెపి సిద్ధాంతమని స్పష్టం చేశారు. హైదరాబాదు నుండి భద్రాచలం నేషనల్ హైవే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. తాను గతంలో ప్రెస్ కౌన్సిల్ సభ్యునిగా పని చేశానని, జర్నలిస్టులకు రక్షణ, రైల్వే పాసుల గురించి సంబంధిత మంత్రులు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఒకసారి బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్, నాయకులు రామచందర్ నాయక్, విమల్ కుమార్ జైన్, సుచిత్ర పాసి, బాలగాని గోపికృష్ణ గౌడ్, మావునూరి మాధవ్, మిరియాల వెంకటేశ్వర్లు, సేనాపతి మురళీకృష్ణ, భట్టు రమేష్, దోమల మహేష్, శివకుమార్ ఖండేల్ వాల్, పుణ్యా నాయక్, రజత్ కోరి, నరసింహారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులపై దృష్టిసారించి వెంటనే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జూలై30(ప్రజా జ్యోతి ప్రతినిధి): భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై తహశీల్దార్లు దృష్టిసారించి వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తహసీల్దార్లను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ సమావేశపు హాలులో భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కారానికి తీసుకున్న చర్యలపై తహశీల్దార్



లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లతో మండలాల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించి వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు.భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన సక్సేషన్,పెండింగ్ మ్యుటేషన్,పిఓపి,డి.ఎస్. పెండింగ్ అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులు పరిష్కారంలో వేగం పెంచాలని ఆదేశించారు.వచ్చేవారం చేపట్టిన చర్యలపై తిరిగి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.మీసేవ ద్వారా వచ్చే బర్త్,డెత్,ఆదాయ, రెసిడెన్సు,యాఫ్-లైన్ సర్టిఫికెట్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని తహసీల్దారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మీనారాయణ, ఆర్.డి.ఓ.అలివేలు,ఏఓ భూపాల్ రెడ్డి,తహశీల్దార్లు,డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాల దాడి

మొదటిపేజీ తరువాయి..

ఖ భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు-న్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీ-వల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

## ఈడీ అదుపులో తలసాని ఓఎస్డీ కళ్యాణ్


మొదటిపేజీ తరువాయి..

ఈడీ సోదాలు కొనసాగాయి. కళ్యాణ్ ఇంట్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు.. నగదు లెక్కింపు మెషిన్లు తీసుకెళ్లిన ఈడీ అధికారులు లెక్కింపు చేపడుతున్నారు.. నగదుతో పాటు- పలు డాక్యుమెంట్లు- స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు-చేసుకున్నట్లు- అవినీతి నిరోధక శా తన దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది.

## బెట్టింగ్ యాప్‌ల కేసు..

మొదటిపేజీ తరువాయి..

జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులో పేర్కొంది. బెట్టింగ్



యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటు-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. వీరంతా పలు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు- కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది.

# తెలంగాణ విద్యార్థి పరిషత్ వల్లనే తెలంగాణ విముక్తి

**– టీజీవీపి రాష్ట్ర కార్యదర్శి రత్నాకరం అనిరుద్ రాజు**

వనపర్తి టౌన్, జులై 30 (ప్రజా జ్యోతి): తెలంగాణ విద్యార్థి పరిషత్ వల్లనే



తెలంగాణ విముక్తి కలిగిందని, తెలంగాణ విద్యార్థి పరిషత్ 2012 జూలై 30న ఉద్యమాల అడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం జరిగిందనీ టీజీవీపి రాష్ట్ర కార్యదర్శి రత్నాకరం అనిరుద్ రాజు అన్నారు. బుధవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో మహా ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రత్నకరం అనిరుద్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ 2012 జూలై 30న ఉద్యమాల అడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. తెలంగాణ విద్యార్థుల ఆశయాలను నిలబెట్టి ఆంధ్ర పాలకుల మెడలు వంచి నీళ్ళు నిధులు నియామకాలు తెలంగాణ కోసం ఏర్పాటు చేయాలని ప్రత్యేకత తెలంగాణ అభివృద్ధి దేయంగా నాలుగు కోట్ల మంది ఆశయాలకు ఆసరాగా తెలంగాణ విద్యార్థి పరిషత్ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందనీ తెలిపారు. నాటినుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై తిరుగులేని పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ విద్యార్థి పరిషత్ నాటి నుంచి నేటి వరకు ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేసిన దాఖలాలు లేవన్నారు. టీజీవీపి ద్వారా పోరాడిన ప్రతి



విద్యార్థి సమస్య ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలన్నింటిపై టీజీవీపి గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీ, జిల్లా కార్యదర్శి కేదార్నాథ్ ,జిల్లా ఉపాధ్యక్షులు సాయి, పట్టణ అధ్యక్షులు శివ, కార్యదర్శి దేవి ప్రసాద్, శ్రీమన్, విజయ్, చందు, లక్ష్మీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలే

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర, జులై 30, ప్రజాజ్యోతి: గత పదిహేళ్లు అధికారంలో ఉన్న



కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఇండ్లు గాని రేషన్ కార్డులు కానీ ఇవ్వలేదని తమ ప్రభుత్వం వచ్చాకనే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పాల్గొన్నారు. అంతకుముందు ఎస్సీ వాడలో తెలుగు వాడలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కై ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు, మహిళలకు ఫ్రీ జర్నీ, 2 లక్షల పంట రుణమాఫీ, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల తో పాటు రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు, ఈ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందన్నారు, అప్పుడు కానీ, ఇప్పుడు కానీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.

ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి, రేషన్ షాప్ ల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని ఆయన తెలిపారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తుందని,



రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు విభిన్న పథకాలకు శ్రీకారం చుట్టి ముందుకెళుంటే, మతిభ్రమించి అధికార దాహంతో కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతూ పశువులా ప్రవర్తిస్తున్నాడని కేటీఆర్ తీరుపై ఆయన మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇందిరమ్మ ఇల్లు కూడా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తదనంతరం కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి మార్కెట్ చైర్మన్ కథలయ్య దేవస్థానం చైర్మన్ నర్సింహారెడ్డి మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ గోవర్ధన్ రెడ్డి అంజన్ కుమార్ రెడ్డి రాంపండు గౌని రాము బాలస్వామి జవహర్ కొన రాజశేఖర్ కిరణ్ రామస్వామి రామాంజనేయులు కొండల్ చందు గౌడ్ అర్జున్ చారి రఘువర్మ చెన్నయ్య తాహ సిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు సీత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మ జలధారల సవ్వడి



మొదటిపేజీ తరువాయి..

బంధించారు,సాగర్ లో ప్రధానంగా ఉన్న పర్యాటక కేంద్రాలు, బుద్ధవనం,సాగర్ ప్రాజెక్టు,ఎత్తిపోతల, అనుపు,ఎత్తిపోతల, కృష్ణానదిలో లాంచి విహారయాత్ర జలాశయం మధ్యలో ఉన్న నాగార్జున కొండకు లాంచి ప్రయాణం, విజయవిహార్ అతిథి గృహం,న్యూ బ్రిడ్జి,తదితర ప్రాంతాల్లో పర్యాటకులు సందడి చేశారు.సాగర్ జలాశయం లో ఈ సమయంలో పర్యాటక ఆకర్షణగా మారినప్పటికీ,భద్రతా చర్యలను పాటించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రాజెక్టు,10 గేట్లు,10 అడుగులు,16 గేట్లు 5 అడుగుల మేర ఎత్తడంతో స్పిల్‌వే ద్వారా 264642,క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది.జలాశయం పూర్తి నీటి మట్టం 590 అడుగులు కాగా,ప్రస్తుతం 585.90,అడుగులుగా ఉంది,జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.0450, టీఎంసీలు కాగా,ప్రస్తుతం 300.0315, టీఎంసీల నీరు నిల్వ ఉంది.ఇన్‌ఫ్లో, 282124 క్యూసెక్కులుగా ఉండగా,ఔట్‌ఫ్లో 310943,క్యూసెక్కులుగా కొనసాగుతుంది, భారీ నీటి విడుదల కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో అవసరాలను తీర్చడమే కాక,వరద నియంత్రణకు కూడా దోహదపడుతోంది.



## సీఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు- సుదీర్ఘంగా చర్చించారు. 31వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై- ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు- ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టు-బట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు.

## కాశ్మీర్‌లో మరో ఇద్దరు ఉగ్రవాదుల హతం

మొదటిపేజీ తరువాయి..

పెట్టారు. ఎదురు కాల్పుల్లో మృతి చెందినవారిని లష్కరే తొయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. డేగ్వార్ సెక్టార్‌లో మల్దీవాలన్ ఏరియాలో మంగళవారం రాత్రి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తుల కదలికలను గుర్తించినట్టు- భద్రతా బలగాలు పేర్కొన్నాయి. బుధవారం ఉదయం ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించ గానే ప్రతిఘటనగా తాము కాల్పులు చేపట్టామని భద్రతా దళాలు పేర్కొన్నాయి. బుధవారం ఆ ప్రాంతం గాలించగా ఉగ్రవాదుల మృతదేహాలు బయటపడ్డాయని చెప్పారు. మూడు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని , ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది ' అని ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్‌లో వెల్లడించింది. భారత్ లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టు-బెట్టినట్టు- జమ్ముకశ్మీర్ డీజీపీ నళినీ ప్రభాత్ ధ్రువీకరించారు.

## ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

మొదటిపేజీ తరువాయి..

పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకులా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.



## ఓటిటిల ద్వారా అశ్లీలతను సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటివరకు 43 ఓటీటీ-వేదికలను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ సహాయమంత్రి డా.ఎల్.మురుగన్ లోక్‌సభకు వెల్లడించారు. అశ్లీలత, హింస, సాంస్కృతిక అంశాలపై సున్నితమైన కంటెంట్‌ను నియంత్రించేందుకు చట్టపరమైన, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల్లో భాగంగానే 43 ఓటీటీ- ప్లాట్‌ఫారమ్‌లను నిషేధించినట్లు- పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించేలా ప్రసారం చేస్తున్న 43 ఓటీ-టీలపై సంబంధిత మంత్రిత్వశాఖలతో సంప్రదింపుల అనంతరం నిషేధం విధించినట్లు- తెలిపారు. ఓటీ-టీ- యాప్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కం-టె-ంట్‌పై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఓటీటీ- వేదికలు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రసారం చేయరాదని తెలిపారు. ప్రసారం చేసే కంటెంట్‌ను వయస్సు ఆధారంగా వర్గీకరించాలని సూచించిన మంత్రి.. ఇది ఐటీ- చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారమే జరగాల్సి ఉంటుందన్నారు. పిల్లల వయస్సుకు తగని రీతిలో ఉన్న కంటెంట్‌ను నియంత్రించేందుకు తగిన రక్షణ చర్యలు, యాక్సెస్ నియంత్రణ చర్యలను అమలు చేయాలని ఆయా వేదికలకు సూచించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967